నవతెలంగాణ

హైదరాబాద్

1

బుధవారం | మార్చి 20, 2024 | www.navatelangana.com

తెలంగాణలో బీజేపీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు

- కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్



నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణలో బీజేపీ పార్టీకి ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ విమర్శించారు. ఈ మేరకు బీజేపీ పార్టీ తెలంగాణ ప్రశ్నిస్తుందనే ట్యాగ్ లైన్‌తో తెలంగాణలో ప్రచారం నిర్వహించాలనే దానిపై యావత్ తెలంగాణ ప్రజలు మోడీ పాలనను ప్రశ్నిస్తు న్నారని పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అమరవీరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినప్పుడు ప్రధాని మోడీ బిడ్డను చంపి తల్లిని ఏర్పాటు చేశారని తెలంగాణ ఏర్పాటును అవహేళన చేసినటువంటి ప్రధానమంత్రికి రాష్ట్రంలో ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. రూ.450లు ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను రూ.1100 చేసినందుకు ప్రశ్నించేందుకు సిద్ధంగా ఉన్నార ని తెలిపారు. కాంగ్రెస్ 17 స్థానాల్లో అత్యధిక మెజారిటీతో గెలుపొంది తీరుతుందని మాయమాటలు చెప్పే మోడీని నమ్మే పరిస్థితి లేరని తెలిపారు.

ఈనెల 22న 'ప్రపంచ నీటి దినోత్సవం-2024' నేపథ్యంలో జలమండలి ముస్తాబవుతోంది. ప్రపంచంలో అతి ముఖ్యమైన వనరుల్లో నీరు ఒకటి. ఎంతో ఖర్చుచేసి సదూర ప్రాంతాల నుంచి నీటిని తీసుకొచ్చి నగరంలో జలమండలి సరఫరా చేస్తోంది. ఇంతటి ప్రాముఖ్యం కలిగిన నీటి విలువ గురించి నగరవాసులకు అవగాహన కల్పించేందుకు ఖైరతాబాద్‌లోని వాటర్‌బోర్డు ప్రధాన కార్యాలయం గోడలపై పలు చిత్రాలను వేశారు. ఈ చిత్రాలు ఎంతో ఆకర్షణీయంగా దర్శనమిస్తున్నాయి.

నవతెలంగాణ-సీటీబ్యూరో





ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

నోడల్ ఆఫీసర్లు, ఏఆర్‌వో డీప్యూటీ కమిషనర్ల మీటింగ్‌లో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాబోయే పార్లమెంట్ ఎన్నికలను జవాబు దారితనంతో పారదర్శకంగా నిర్వహించాలని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో హైదరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం నోడల్ అధికారులు, ఏఆర్‌వో డీప్యూటీ కమిషనర్లతో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం పార్లమెంట్ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేసిందని, ఏప్రిల్ 18న గెజిట్ నోటిఫికేషన్ జారీ అవుతుందన్నారు. 25 నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ, 26న నామినేషన్ల స్క్రూటినీ, 29న నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ, మే13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్, 6న ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందన్నారు. రాబోయే పార్లమెంట్ హైదరాబాద్ నియోజకవర్గ ఎన్నికలలో అందరూ కలిసికట్టుగా బాధ్యతయుతంగా పారదర్శకంగా పనిచేసి ఎన్నికలను విజయవంతం చేయాలని కోరారు. ఎన్నికలలో ఏ సమయంలో ఏం చేయాలనే స్పష్టమైన అవగాహన కలిగి ఉన్నప్పుడే ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించవచ్చని ఆయన తెలిపారు. ఎన్నికలను ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల నిర్వహణలో పది అంశాల్లో అవగాహన ఉండాలన్నారు. నామినేషన్, మ్యాన్ పవర్, ట్రైనింగ్, మెటీరియల్, ట్రాన్స్‌పోర్టు, టెక్నికల్, ఈవీఎం, ఎంసీసీ, ఎక్స్పెండిచర్ మేనేజ్మెంట్, పోస్టల్ బ్యాలెట్ పేపర్ అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉంటే సజావుగా ఎన్నికలు నిర్వహించవచ్చని తెలిపారు. ఏఆర్‌వోలు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో తాగునీరు, టాయిలెట్స్, కరెంట్, కుర్చీలు టేబుల్స్, లైటింగ్, సానిటేషన్ తదితర వసతులు తనిఖీ చేయాలన్నారు. మోడల్ పోలింగ్ కేంద్రాలు సెగ్మెంట్‌లో ఎక్కడ ఏర్పాటు చేయాలో గుర్తించాలన్నారు. సెగ్మెంట్ వారిగా నిరంతరాయంగా పోలింగ్ కేంద్రాలను సందర్శించాలన్నారు. ప్రతీరోజు సాయంత్రం 6 గంటలకల్లా నివేదికలు పంపాలని, తన అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ విడిచి వెళ్లకూడదన్నారు. ఎన్నికలలో అందరూ కలిసికట్టుగా పనిచేసి విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నోడల్ అధికారులు, ఏఆర్‌వోలు, డీసీలు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ఎన్నికల కమిషన్‌తో బీజేపీ సర్కార్ కుమ్మక్కు

- ఈవీఎం టాంపరింగ్ ద్వారా ఎంపీ ఎన్నికల్లో గెలవడానికి కుట్ర
- దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

కేంద్ర ఎన్నికల కమిషన్ తో బీజేపీ సర్కార్ కుమ్మక్కు అయిందని దళిత బహుజన పార్టీ (డీబీపీ) జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ ఆరోపించారు. మంగళవారం హిమాయత్‌నగర్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈవీఎం టాంపరింగ్ ద్వారా ఎంపీ ఎన్నికల్లో గెలవడానికి కేంద్ర ఎన్నికల కమిషన్‌తో బీజేపీ సర్కార్ కుమ్మక్కు ఒదని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ సర్కార్ అన్ని రాజ్యాంగ బద్ధ స్వతంత్ర హెూదా కలిగిన సంస్థలను కలుషితం చేశాయని, ఇందులో భాగంగా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాను తమ గుప్పిట్లో పెట్టుకుందని ఆరోపించారు. త్వరలో జరిగే లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి 400 ఎంపీ సీట్లు వస్తున్నాయని, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రూపొందించిన సోషల్ జస్టిస్ రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని ఆ పార్టీ ఎంపీ హెగ్డే ద్వారా ప్రకటనలు ఇప్పిస్తున్నారని తెలిపారు. ఈవీఎం టాంపరింగ్‌కు సహకరించమని కేంద్ర ఎన్నికల కమీషనర్ అరుణ్ గోయల్ పై ఒత్తిడి తీసుకొచ్చినందువల్లే ఆయన రాజీనామా చేశారన్నారు. ఈవీఎం ద్వారా లోక్‌సభ, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తే ప్రజలు వేసిన ఓటుకు తీర్పుకు ఉపయోగం ఉండదని ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, నిబద్ధత, నిజాయితీ కనబడదన్నారు. అభివృద్ధి చెందిన యూరోప్ దేశాల్లోని ఎన్నికలను బ్యాలెట్ పేపర్ ద్వారా నిర్వహిస్తున్నారని, కానీ ఇండియాలో గత పది ఏళ్లుగా ఈవీఎంలు టాంపరింగ్‌కు గురవుతున్నాయని విమర్శలు వస్తున్న కేంద్ర ఎన్నికల కమిషన్ ఈవీఎం ద్వారానే నిర్వహించగలమని ఎన్నికల కమిషన్ అధికారులు ప్రకటించడం వెనుక కుట్రలు దాగి ఉన్నాయని తెలిపారు .ఈవీఎంలకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టు న్యాయవాదులు, పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంస్థలు, మేధావులు, పౌర, ప్రజా సంస్థలు పెద్ద ఎత్తున గళం వినిపించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు షేక్ బాషా, బీరం సతీష్ కుమార్, డీబీఎస్ఎఫ్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇటికాల గణేష్, కమిటీ సభ్యులు ఈ.శంబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

వైద్య, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులకు వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. మంగళవారం ఎన్‌హెచ్‌ఎం ల్యాబ్ టెక్నీషియన్ రాష్ట్ర అధ్యక్షుడు కవ్వం లక్ష్మారెడ్డి పిలుపుమేరకు నాంపల్లి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ఆవరణలోని నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు ల్యాబ్ టెక్నీషియన్లు, స్టాఫ్ నర్సులు, ఏఎన్‌ఎంలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమూడు నెలల జీతాలతో పాటు, మాకు రావాల్సిన 7 నెలల పీఆర్సీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో ల్యాబ్ టెక్నీషియన్ కృష్ణ యాదవ్, అకౌంటెంట్ సందీప్, స్టాఫ్ నర్స్ శోభారాణి, ఏఎన్ఎం శారద, మాధవి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఆత్మవిశ్వాసంతో ముందుకెళ్లాలి

- సెంట్రల్ ఉమెన్స్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ చందన



నవతెలంగాణ-ముషీరాబాద్

మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని సెంట్రల్ ఉమెన్స్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ చందన సూచించారు. అప్సా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఒక్క రూపాయి ఛాలెంజ్ ఫౌండేషన్ సహకారంతో కవాడిగూడ డివిజన్‌లోని బండ నగర్ కమ్యూనిటీహాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన మహిళలకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి సెంట్రల్ ఉమెన్స్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ చందన హాజరై మాట్లాడుతూ అప్స లాంటి స్వచ్ఛంద సంస్థలు వివిధ దాతలద్వారా మహిళలకు స్వచ్ఛంద కార్యక్రమాలు చేయడం సంతోషకరమన్నారు. మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్ళినప్పుడే అన్ని రంగాలలో తమకంటూ గౌరవం దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం మల్టీపర్పస్ మెడికల్ అండ్ హెల్త్ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ మై, షీలా, నాగవాణి, అప్సా సీనియర్ కోఆర్డినేటర్ బొట్టు రమేష్, శ్రావణి, లావణ్య, నవనీత, అంగన్వాడి టీచర్ పుష్ప, నరసమ్మ, సరస్వతి, నాయకులు కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.


మల్లు స్వరాజ్యం చేసిన పోరాటం మరువలేనిది

నవతెలంగాణ-హిమాయత్ నగర్

పేద, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం 'జల్, జంగల్, జమీన్' అనే నినాదంతో నిజాం నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రముఖ స్వాతంత్ర్య సమర పోరాట యోధురాలు, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం చేసిన పోరాటం మరువలేనిదని భారత లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లారి వెంకట రాజేశ్వరరావు కొనియాడారు.మంగళవారం హిమాయత్‌నగర్‌లోని పార్టీ కార్యాలయంలో మల్లు స్వరాజ్యం వర్ధంతి సభను నిర్వహించారు. మల్లు స్వరాజ్యం పోరాట స్ఫూర్తి నేటి తరం మహిళలకు ఆదర్శం కావాలని, నీతి, నిజాయితీలకు, మహిళల హక్కుల సాధన కోసం ఉద్యమించాలని, చట్ట సభలలో మహిళ బిల్లు వెంటనే అమలు కోసం ఉద్యమించాలని ఆయన సూచించారు.

ప్రజల్లో బీజేపీపై విశ్వాసం పెరిగింది

- కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి



నవతెలంగాణ-అంబర్‌పేట

ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ పని తీరుతో పెరిగిన జీడీపీ వృద్ధి, గణనీయ మైన మౌలిక సదుపాయాల అభివృద్ధి, అంతర్జాతీయ చంద్రుని అన్వేషణలు అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించడంతో పాటు దేశ ప్రజల్లో బీజేపీపై విశ్వాసం పెరిగిందని కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి తెలిపారు. బర్కత్‌పుర, బీజేపీ హైదరాబాద్ జిల్లా కార్యాలయంలో మంగళవారం బీజేపీ సీనియర్ నాయకులూ డా. జి. హరిచరణ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వైద్యులు, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా. కె.ఎస్. సోమశేఖర్ రావుతో పాటు వందలమంది వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నుండి గంగాపురం కిషన్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీమంత్రి సి. కృష్ణ యాదవ్, బీజేపీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి. గోవర్ధన్ రెడ్డి, నాయకు లు పుట్ట పాండురంగయ్య, చుక్క జగన్, శ్యామ్ రాజ్, ఎడెల్లి అజయ్, ప్రవీణ్ కుమార్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, సరళ, సునంద, మహేశ్వరి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 25 నుంచి ఓపెన్ స్కూల్ పరీక్షలు

ఫీజు చెల్లించని విద్యార్థులకు మరో అవకాశం

డీఈవో రోహిణి



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ(టాస్) వార్షిక పరీక్షలు వచ్చే 25 నుంచి నిర్వహించనున్నట్టు హైదరాబాద్ జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్.రోహిణి తెలిపారు. ఈ మేరకు మంగళ వారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఏప్రిల్ 25న ప్రారంభమైన పరీక్షలు మే 2న ముగుస్తాయని వెల్లడించారు. ఇంటర్, టెన్త్ విద్యా ర్థులకు ప్రతిరోజు రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు ఒక సెషన్, మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 వరకు మరో సెషన్‌కు పరీక్షలు జరగనున్నాయి. ప్రాక్టికల్ పరీక్షలను మే 3 నుంచి 10 వరకు నిర్వహిస్తామని డీఈవో చెప్పారు. ఈ పరీక్షలకు ఇప్పటివరకు ఫీజు చెల్లించని విద్యార్థుల కోసం మరో అవకాశం ఇచ్చిన ట్టు ఆమె పేర్కొన్నారు. పదోతరగతి విద్యార్థులు తత్కాల్ కింద రూ. 500, ఇంటర్ విద్యార్థులు రూ.1,000 ఆలస్య రుసుముతో ఈ నెల 21 వరకు పరీక్ష ఫీజు చెల్లించవచ్చని డీఈవో సూచించారు.

'ప్రతి దళిత విద్యార్థికీ విదేశీ విద్యా నిధి పథకాన్ని వర్తింపజేయాలి'



- హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి
- నేషనల్ ఇంటెలెక్చువల్ ఫోరం ఫర్ ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర శాఖ డిమాండ్

నవతెలంగాణ-హిమాయత్ నగర్

అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకానికి దరఖాస్తు చేసుకున్న ప్రతి దళిత విద్యార్థికి విదేశీ విద్యా నిధి పథకాన్ని వర్తింపజేయాలని నేషనల్ ఇంటెలెక్చువల్ ఫోరం ఫర్ ఎస్సీ, ఎస్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ డిమాండ్ చేసింది. మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు చింత భగవాన్ ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ జయరాం, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ పేరెంట్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎడవెల్లి నర్సింహా, రైల్వే కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జాతీయ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎస్సీ విద్యార్థులు 200 మందికి మాత్రమే ఈ ఓవర్సీస్ విద్యా నిధి పథకం అమలు చేస్తున్నారని ఆ నిబంధనను తొలగించి దరఖాస్తు చేసుకున్న ప్రతి దళిత విద్యార్థికి రూ.30 లక్షల విదేశీ విద్యా నిధి పథకం కింద వర్తింపజేయాలని వారు కోరారు.గత సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించిందని రూ.43 వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు మిగిలిపోయాయని ఆరోపించారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్ కింద రూ.18,600 కోట్లు విడుదల చేసి పటిష్ఠంగా అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును పటిష్ఠంగా అమలు చేయాలని, నిందితులకు శిక్షలు పడాలని దళితులకు పూర్తి రక్షణ కల్పించాలని వారు కోరారు.రామంతాపూర్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యం జనరల్ కోట కింద సీట్లు పొందిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చే స్కాలర్ షిప్ లకు దరఖాస్తు చేసుకోకుండా వారి తల్లిదండ్రుల నుంచి అఫిడవిట్ తీసుకుంటుందని ఇది సరైంది కాదన్నారు. హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కింద కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.

మద్యం మత్తులో వృద్ధుడిని హత్య చేసిన వ్యక్తి అరెస్టు

- బండరాయితో తలపై మోది దారుణం..



నవతెలంగాణ-ముషీరాబాద్

ఫుట్ పాత్ పై నిద్రిస్తున్న వృద్ధుడిని బండ రాయితో తలపై మోదీ హత్య చేసిన వ్యక్తిని చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. చిక్కడపల్లి ఏసిపి ఎల్ రమేష్ కుమార్, ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తెలిపిన వివరాల ప్రకారం బాగ్‌లింగంపల్లి ఎక్స్‌రోడ్ సమీపంలోని మీనాక్షి టిఫిన్ సెంటర్ ఎదురుగా గల ఫుట్‌పాత్ పై నిద్రిస్తున్న శాస్త్రి గోపాల్ అనే వృద్ధుడిని అదే ఫుట్ పాత్‌పై నివసిస్తున్న మరో వ్యక్తి నరేందర్ అనే వ్యక్తి ఈనెల 17న నిద్రిస్తున్న గోపాల్ తలపై బండరాయితో మోదీ హత్య చేసి పరారయ్యాడు. వీరి ఇరువురికి ఫుట్ పాత్ పైన పడుకునే విషయంలో తరచూ గొడవ జరగడంతో హత్య చేసినట్లు నిందితుడు నరేందర్ తెలిపారని పోలీసులు వివరించారు. చనిపోయిన వ్యక్తి గోపాల్ నిందితుడు నరేంద ర్‌ను తాను పడుకుంటున్న స్థానంలో నీవు ఉండకూడదని నరేందర్‌ను తన స్థానం నుంచి వెళ్ళిపోవాలని పలుమార్లు హెచ్చరించి తన సామానును సైతం రోడ్డుపై విసిరే యడంతో గోపాల్‌పై పగ పెంచు కున్న నరేందర్ రాత్రి సమయంలో గోపాల్ పాడుకోవడం చూసి మద్యం మత్తులో బండరాయితో తలపై బలంగా కొట్టడంతో తీవ్ర రక్తస్రావమై గోపాల్ అక్కడికక్కడే చనిపోయాడు. అనంతరం నరేందర్ అక్కడి నుంచి పారిపోయాడు. పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితుడిని పట్టుకొని రిమాండ్ కు తరలించారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు హనుమేష్
- కార్మిక శాఖ కమిషనర్ ఎస్.కృష్ణ ఆదిత్యకు వినతి పత్రం



నవతెలంగాణ-ముషీరాబాద్

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరిం చాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు హనుమేష్ కోరారు. ఈ మేరకు ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం(ఇఫ్టు) ఆధ్వర్యంలో కార్మిక శాఖ కమీషనర్ ఎస్.కృష్ణ ఆదిత్యకు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు హన్మేష్, ప్రధాన కార్యదర్శి సాంబశివుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆన్‌లైన్ దరఖాస్తుల కోసం సర్వర్ గత ఆరు నెలలుగా సరిగ్గా పని చేయడం లేదన్నారు. ఎన్ని సార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. దాని వల్ల రాష్ట్రంలో భవన కార్మికులు తీవ్రంగా నష్ట పోతున్నారని వెంటనే సర్వర్‌ను సక్రమంగా పునరుద్ధరించాలని కోరారు. పెండింగ్ క్లయిమ్స్ కూడా చాలా ఉన్నాయని భవన నిర్మాణ కార్డుల్లో దొర్లిన తప్పులను సరిచేయడం కష్టతరమవుతోం దన్నారు. ప్రతి దానికి హైదరాబాద్‌కు రావాల్సి వస్తుందని ఆ అధికారం స్థానిక అధికారులకు ఇవ్వాలని కోరారు. భావన నిర్మాణ సంక్షేమ బోర్డులో కార్మిక సంఘాలకు ప్రాతి నిధ్యం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, కృష్ణ, బాలు, దేవదానం తదితరులు పాల్గొన్నారు.

వైజ్ఞానిక శాస్త్రాలన్నిటికీ రసాయన శాస్త్రమే కేంద్ర బిందువు..

- ఐఐసీటీ సంచాలకులు డాక్టర్ డి.శ్రీనివాసరెడ్డి



నవతెలంగాణ-ధూల్‌పేట్

వైజ్ఞానిక శాస్త్రాలన్నింటికీ రసాయన శాస్త్రము కేంద్ర బిందువని, రసాయన శాస్త్రం లేకుండా సమాజానికి మనుగడ లేదని హైదరాబాద్ ఐఐసీటీ సంచాలకులు డాక్టర్. డి.శ్రీనివాసరెడ్డి అన్నారు ప్రభుత్వ సిటీ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ ఉన్నత విద్యామండలి సౌజన్యంతో 'ఎమర్జింగ్ ఇంటర్ డిసిప్లినరీ హెూరైజాన్స్ ఇన్ కెమికల్ సైన్స్ స్' అనే అంశంపై జరుగుతున్న రెండు రోజుల 'అంతర్జాతీయ సదస్సు' ప్రారంభ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని కీలకోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్య జీవితంలో రసాయన శాస్త్ర వినియోగం రోజు రోజుకు వేగవంతమవుతుందన్నారు. వాహనాలు, స్మార్ట్ ఫోన్స్, లాప్ ట్యాప్స్, గృహ నిర్మాణం, ఆహారం, ఆరోగ్యం, పరిశుభ్రత తదితర రంగాలన్ని ప్రధానంగా రసాయన శాస్త్రంతోనే ముడిపడి ఉన్నాయన్నారు. దోమలను నివారించే ఆల్ అవుట్, గుడ్ నైట్ మొదలగు సాధనాలన్నిటికీ రసాయన శాస్త్రమే మూలమన్నారు. భారతదేశ వైజ్ఞానిక అభివృద్ధిలో ఐఐసీటీ సంస్థ విశేషంగా కృషి చేస్తుందన్నారు. ఈ సంస్థ శాస్త్ర వేత్తలు కోవిడ్ నివారణకు కేవలం మూడునెలల్లోనే ప్రత్యేక వాక్సిన్ తయారు చేశారని చెప్పారు. సదస్సులో హైదరాబాద్ ఐఐటీ ఆచార్యులు డాక్టర్.పి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. హరిత సాంకేతికత (గ్రీన్ టెక్నాలజీ) కార్బన్ డయాక్సైడ్ వినియోగంలో రసాయన శాస్త్ర సూత్రాలు ముఖ్యమైనవన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న లారస్ లాబ్స్ ఉపాధ్యక్షులు డాక్టర్.మణి భూషణ్ మాట్లాడుతూ.. ఫార్మాసిటికల్ ఇండస్ట్రీ రంగంలో విస్తృతమైన ఉపాధి అవకాశాలున్నాయని, భారత దేశంలోనే ఔషధ ఉత్పత్తుల రంగంలో హైదరాబాద్ కీలకమైన పాత్ర పోషిస్తుందన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్ మాట్లాడుతూ.. అనువర్తిత పద్ధతుల ద్వారా వైజ్ఞానిక శాస్త్రాలను బోధించవలసిన అవసరముందన్నారు. ముద్రించిన ఆచార్యుల పరిశోధనా పత్రాలతో కూడిన ప్రత్యేక సంచికను అతిథులు ఆవిష్కరించారు. సదస్సు సంచాలకులు డాక్టర్. ఏలూరి యాదయ్య అంతర్జాతీయ సదస్సు ఆవశ్యకతను వివరించగా కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్.విప్లవ దత్ శుక్ల వందన సమర్పణ చేశారు. అమెరికా నుండి అంతర్జాలం ద్వారా ప్రముఖ రసాయన శాస్త్ర వేత్త డాక్టర్. మహేంద్ర బి. దేవల్ ప్రసంగించారు. డాక్టర్.రాజేందర్ రావు, డాక్టర్. రవి కుమార్ రెడ్డి తదితరులు ప్రసంగించారు. కళాశాల రసాయనశాస్త్రం అధ్యాపకులు డాక్టర్. దయానంద్, వసంత, అనిల్ బుసి తదితరులు పాల్గొన్నారు.

మోడీని కలిసిన జీఎస్ చంద్రశేఖర్



నవతెలంగాణ-ఓయూ

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని బీజేపీ సీనియర్ నేత జి.ఎస్. చంద్రశేఖర్ మంగళవారం మర్యాద పూర్వ కంగా కలిసి బొకే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ బాధ్యతలు చేపట్టిన తరువాత అనేక కీలమైన, జఠిలమైన సమస్యలను పరిష్కరించారన్నారు.

ఓయూ ఏసీపీ, ఇన్‌స్పెక్టర్‌లకు సత్కారం



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ ఏసీపీ కోరెముల జగన్‌ని, ఇన్ స్పెక్టర్ రాజేందర్‌ని మంగళవారం పలువురు నేతలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పుష్ప గుచ్ఛంతో సత్కరించారు. కార్యక్రమంలో మహంకాళి జిల్లా కార్య దర్శి మల్లికంటి వీరన్న, బీజేపీ రజక సెల్ స్టేట్ కన్వీనర్ కొన్నే సంపత్ రజక, టెంపుల్ సాయిరాజేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేస్తారని ఎన్నుకుంటే అన్యాయం చేస్తారా?



- తెలంగాణ ముదిరాజ్ మహా సంఘం

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఎన్నికల్లో ముదిరాజలకు ఇచ్చిన హామీలను నెర వేర్చాలని, వారికి తగిన న్యాయం చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహా సంఘ కన్వీనర్ గుండ్లపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఫిషరీ ఫెడరేషన్లు అధికంగా ముదిరాజులకే ఉన్నాయని. ఎన్నికలు జరిగితే ముదిరాజులకే న్యాయం జరుగుతుంద న్నారు. కాంగ్రెస్ పార్టీలో ముదిరాజులకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని, మంత్రి వర్గంలో శ్రీహరికి అవకాశం ఇస్తే, మెదక్ ఎంపీ, నీలం మధుకు చోటు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో బీసీడి, నుంచి బీసీఏకి మారుస్తామని హామీని ఇంత వరకు అమలు చేయలేదనీ వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో-కన్వీనర్ అల్లుడు జగన్, ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్, రంజిత్, రమేష్, మహేష్ ముదిరాజులు తదితరులు పాల్గొన్నారు.

ఎండిపోయిన రామన్నకుంట చెరువు







నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోయినపల్లిలో చారిత్రాత్మకమైన రామన్నకుంట చెరువు ప్రస్తుతం ఎండిపోయి బీడు భూమి లాగా కనిపి స్తోందని పలువురు స్థానికులు వాపోతున్నారు. నిన్న మొన్నటి వరకు చెరువులో నీళ్లు వస్తే సమీప కాలనీవాసులు ముంపు నకు గురి అయ్యేవని..ఇప్పుడు ఎండిన భూమిలా మారిందన్నారు. చెరువులు మురుగు నీరు కలవకుండా ఉంటే ఎందుకు కంటోన్మెంట్ బోర్డ్ అధికారులు శుద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా అవుట్లెట్లో కాల్వ లో ఏర్పాటు చేయడంతో ప్రస్తుతం ఇలా ఎండిపోయి ఇలా కనిపిస్తోంది... అంచలంచెలుగా చెరువు కబ్జాలకు గురై చుట్టుపక్కల కాలనీ ఏర్పడటంతో చెరువులో మురు గునీరు చెరువుల తయార యిందన్నారు.దీంతో చెరువును సుందరీ కరణ చేపట్టాలని వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని, మినీ ట్యాంక్‌బండ్ లాగా రూపొందించాలని, బోర్డు అధికారులు అప్పటి పాలకమండలి సభ్యులు ఎంతగానో కృషి చేసినట్లు తెలిపారు. కానీ ఆ పథకం ఇప్పటివరకు అమలు కాకపోగా చెరువు ఎండిపోయింది. దాదాపు 30 దశాబ్దాల క్రితం స్థానికులు ఈ చెరువులో నీటిని అవసరాలకు ఉపయోగించుకునేవారు అయితే చెరువు కబ్జాలకు గురై చుట్టూరా ఇండ్లు వెలిశాయని, నిర్మాణదారులు వారి ఇండ్లలోని మురుగు నీరు అంతా కూడా చెరువులో వదిలిపెట్టడంతో ఏండ్ల తరబడి కషాయ చెరువుల మాదిరిగా మారిందన్నారు. కొద్దిపాటి వర్షం వస్తే చెరువులో నీరు నిండి సమీప సీతారాం పోరి శ్రీనివాస్ కాల నీలతో పాటు లోతట్టు తట్టు ప్రాంతాలను జలమయం చేసే ది...చివరకు ఆ సమస్య పరిష్కరించాలని బోర్డ్ అధికారులు అప్ప టి పాలకమండలి సభ్యులు అనేక ప్రయత్నాలు చేసినట్లు తెలిపారు. అందులో భాగంగానే గత కొంతకాలం క్రితం అవుట్‌లెట్‌ల నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్ట డంతో ప్రస్తుతం చెరువు ఎండిపోయిందని, దీంతో స్థానికులు ఆందోళన చెందుతు న్నారని తెలిపారు. చెరువు ఉండటం వల్ల వారి ఇండ్లల్లో గొట్ట బావులు ఎప్పుడు ఎండేది కాదని, ప్రస్తుతం కొద్దిపాటి ఎండలకే చెరువు సమీపంలోని కొన్ని బోర్లు ఎండిపోయా యని చెప్తున్నారు.

కాలుష్యం నుండి కాపాడేందుకే అవుట్‌లెట్ ఏర్పాటు : మాజీ సభ్యుడు పాండు యాదవ్

చెరువు మురుగునీటితో కాలుష్యమై స్థానికులకు ఇబ్బందికరంగా మారడంతో అవుట్‌లెట్ కాలువలు ఏర్పాటు చేయ టం జరిగిందని దీనివల్ల మురికి మురుగునీరు కలవకపోవడంతో చెరువు ప్రస్తుతం ఎండిపోయిందని కంటోన్మెంట్ బోర్డు స్థానిక మాజీ సభ్యుడు పాండు యాదవ్ తెలిపారు. చెరువు అభివృద్ధి కోసం ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం, కంటోన్మెంట్ బోర్డుకు సం బంధించిన ఐదు కోట్ల నిధులు వెచ్చించడం జరిగింద న్నారు. అయితే చెరువును ప్రజాస్థానంలో తీసుకొచ్చేందుకు త్వరలో పూడిక తీసే పనులను కూడా చేపడతామని ఆయన వివరించారు. మిగిలి ఉన్న అవుట్‌లెట్‌ల కాలు వ ల నిర్మాణం కూడా పూర్తి చేయాల్సి ఉందని, అది కూడా త్వరలో జరిగే అవకాశాలు ఉన్నాయని వివరించారు. అవుట్‌లెట్ కాలువల నిర్మాణం పూర్తయి చెరువులో పూడిక తీస్తే వచ్చే వానకాలానికి మళ్ళీ చెరువులో నీళ్లు నిండి ఉండే అవకాశాలు ఉన్నాయని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

చేనేతలనూ ఆదరించండి : నటి అశ్విని శ్రీ





నవతెలంగాణ-బంజారాహిల్స్

బంజారాహిల్స్‌లోని రోడ్‌నెంబర్1లో గల లేబుల్స్ పాప్-అప్ స్పేస్‌లో కొలువుదీరిన డి సన్స్ పటోలా ఆర్ట్స్ ఎగ్జిబిషన్‌ను నటి, బిగ్‌బాస్-7 సీజన్ ఫేమ్ అశ్విని శ్రీ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ విభిన్నమైన హ్యాండ్లూమ్ చీర లతో పాటు ముఖ్యంగా పటోలా ఆర్ట్ చీరలు, డిజైనర్ వేర్ వస్త్రోత్పత్తులను ఒకే వేదికలో ప్రదర్శించడం అభినందనీయమ న్నా రు. నేటి తరం ఫ్యాషన్ ప్రియులకు నేరుగా వీవర్ నుండి వినియో గదారునికి అందించేం దుకు ఏర్పాటైన ఈ ప్రదర్శన ప్రతి ఒక్కరు సందర్శించాలని, అప్పడే చేనేత కారుల కష్టానికి తగిన ఫలితం తమ వంతు కృషిగా ఇవ్వగలమనీ ఆమె తెలిపారు. డి సన్స్ పటోలా ఆర్ట్స్ ఎక్స్‌పో నిర్వాహకుడు భవిన్ మక్వానా మాట్లాడుతూ నేత కార్మికులను ప్రోత్స హించడంతో పాటు చేనేత పరిశ్రమకు మార్కెట్‌ను అం దించడమే ఈ ఎగ్జిబిషన్ ప్రధాన సామాజిక లక్ష్యమని వివరించారు.

రాజ్‌కోట చీరలు, పటోలా దుపట్టా, పటోలా శాలువాలు, సింగిల్ పటాన్ చీరలు,సింగిల్ పటోలా దుప్పట, పటాన్ పటోలా చీరలు,దుపట్టా,సిల్క్ టిష్యు పటోలా, సిల్క్‌చీర నేవర్స్, సిల్క్ కో-ఆపరేటివ్ సొసైటీలు తమ ఉత్పత్తులను 27 వరకు ప్రదర్శిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు.

ఓయూ ఓఎస్డీకి ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో వినతి



డైరెక్టర్‌గా ప్రొఫెసర్ సుకూర్ అక్రమంగా కొనసాగుతున్నారన్నారు.

నవతెలంగాణ-ఓయూ

ఓయూ దారుతుల్ మరిఫిల్ డైరెక్టర్‌ని తొలగించాలి అలానే ఉద్యోగ విరమణ చేసిన ప్రొఫెసర్లను, ఉద్యోగులను వివిధ పదవుల్లో బాధ్యతలు వహిస్తున్న వాళ్లను తొలగించాలని ఓయూ ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐల ఆధ్వర్యంలో మంగళవారం ఓయూ ఓఎస్డీ ప్రొ.రెడ్యా నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఓయూ కార్యదర్శి రవి నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము రిటైరైన ఉద్యోగులను యూనివర్సి టీలలో అలానే ప్రభుత్వ రంగాలలో నియమించకూడదని జనవరి 17 తేదీన సర్క్యులర్ జారీ చేశారని, దారుతుల్ మరిఫిల్ అలానే సెంటర్ ఆఫ్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఫర్ మైనారిటీస్ డైరెక్టర్‌గా ప్రొఫెసర్ సుకూర్ అక్రమంగా కొనసాగుతున్నారన్నారు. తక్షణం ఈ నియామకాన్ని రద్దు చేయాలని ఓయూ అధికారులను కోరినట్లు తెలిపారు. ఓయూలో కొన్ని ముఖ్యమైన ఆడిట్‌సెల్, బీఆర్ అంబేద్కర్ రీసెర్చ్ సెం టర్‌లో కూడా రిటైర్ అయిన ప్రొఫెసర్లు, ఉద్యోగులు కోఆర్డినేటర్‌గా పనిచేస్తూ నెలకు 70 వేలకు పై జీతాన్ని అర్జిస్తున్నారన్నారు. ఇది యూనివర్సిటీకి ఆర్థిక నష్టం కలుగుతుందని, అందువల్ల వీరిని వెంటనే విధుల నుండి తొలగించి అర్హులైన ప్రస్తుత ప్రొఫెస ర్లను నియమించాలని ఓయూ అధికారులకు డిమాండ్ చేశారు. లేని యెడలో ఎస్ఎఫ్ఐ, ఇతర సంఘాలను కలుపుకొని పోరాటాలు నిర్వహిస్తారని హెచ్చరిం చారు. ఎస్ఎఫ్ఐ ఆర్ట్స్ కాలేజీ కార్యదర్శి శ్రీకాంత్, ఎన్ఎస్‌యూఐ వర్కింగ్ ప్రెసిడెంట్ వికాస్ వెంకటేష్, యుగేందర్, మహేష్ పాల్గొన్నారు.

ఎన్నికలలో మాదిగ సామాజిక వర్గానికి ప్రాధాన్యతనివ్వండి



- మాదిగ సామాజిక వర్గ ప్రతినిధుల డిమాండ్

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గ జరగనున్న ఉపఎన్నికకు పార్టీలన్నీ మాదిగ సామాజిక వర్గాన్నికి చెందిన నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆ సామాజిక వర్గ ప్రతినిధులు రొట్టెల సునీల్ మాదిగ, అజిత్ కళ్యాణ్, శ్రీకిషన్ మాదిగ, ఇటిక గోపి మాదిగ, దొబ్బ మురళీ మాదిగ, కాంపల్లి శ్రీకాంత్ మాదిగలు డిమాండ్ చేశారు. మంగళవారం విలేకర్ల సమావేశంలో మాట్లా డుతూ కంటోన్మెంటు నియోజకవర్గం ఎస్సీ నియోజకవర్గంగా ఏర్పడినప్పటి నుండి ప్రతి ఎన్నికలలో రాజ కీయ పార్టీ లు మాల నేతలకే టికెట్లు కేటాయించి వారిని అభ్యర్థులుగా ప్రకటించుతున్నారని విమర్శించారు. ఈసారైనా రాజకీయ పార్టీలు మాదిగ వర్గానికి చెందిన వ్యక్తికి టికెట్టు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.మాదిగ సామాజికవర్గాన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలలో ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారని, సామాజిక ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. కంటో న్మెంట్‌లో మాదిగలను రాజకీయంగా అణిచివేస్తూ వేస్తున్నారని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పూరిస స్థాయిలో అమలు కాకుండా దళితుల్లోని ఒకే వర్గమైన మాలలకు రాజకీ యాల్లో పెద్దపీట వేస్తూ మాదిగ మాదిగ ఉపకులాలకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వటం లేదని ఈ సందర్భంగా రాజకీయ పార్టీలపై ధ్వజమెత్తారు. ఈసారి పార్టీలో నిర్లక్ష్యం వహిస్తే మాదిగ మాదిగ ఉపకులాలను ఏకంచేసి రాజకీయ పార్టీలకు తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.

కారు బోల్తా..నీట్ విద్యార్థి మృతి



నవతెలంగాణ-ఓయూ

అతి వేగంగా వెళ్తున్న కా రు అదుపు తప్పి బోల్తా పడిన ప్రమాదంలో వరంగల్ నీట్ విద్యార్థి అక్కడికి అక్కడే మృతి చెందిన ఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇఫ్లూ జంక్షన్ వద్ద చోటుచేసు కుంది. ఎస్సైకాశీ తెలిపిన వివరాల ప్రకారం ఉత్తర్ ప్రదేశ్ ప్రాంతానికి చెందిన క్షతిరాజ్ (24) వరంగల్లోని ఎన్ఐఐటీ (నీట్)లో చదువు తున్నాడు. అతని స్నేహితుడి ఇంటర్వ్యూ హైటెక్ సిటీలో ఉండటంతో అతనితో పాటు మరో నలుగురు కలిసి అద్దె కారులో వరంగల్ నుంచి రాత్రి బయలు దేరారు. తెల్లారి తొర్నాక మీదుగా వచ్చారు. ఇఫ్లూ గేట్ వద్దకు రాగానే వేగంగా ఉన్న కారు అదుపుతప్పి అక్కడున్న వైజంక్షన్ మలుపు వద్ద బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న క్షతిరాజ్ అక్కడికక్కడే మృతి చెందగా, మరో నలుగురికి స్వల్పగాయాలయ్యాయి. దీంతో విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గాయాలకుగురైన వారిని ఆస్పత్రికి తరలించారు. చనిపోయిన క్షతిరాజు మృత దేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి అనంతరం మంగళవారం మృత దేహాన్ని వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసే బాధ్యత పాలకులదే

- భగత్ సింగ్ కలలుగన్న అవినీతి,దోపిడీ, అక్రమాలు లేని సమసమాజ స్థాపనకు పౌరులంతా కృషి చేయాలి
- సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయాదేవి



నవతెలంగాణ-ఓయూ

యువతలో క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసే బాధ్యత పాలకులదేనని, భగత్ సింగ్ కలలుగన్న అవినీతి,దోపిడీ, అక్రమాలు లేని సమసమాజ స్థాపనకు పౌరులంతా కృషి చేయాలని సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఛాయా దేవి పిలుపునిచ్చారు. ఏఐవై ఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి ని పురస్కరించుకుని ఓయూ క్రికెట్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన భగత్‌సింగ్ మెమోరియల్ టోర్నమెంట్‌కు ఛాయాదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రెండవ రోజు పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు కరచాలనం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ఎన్నో క్రీడలు అంతరించి పోతున్నాయని, వాటిని గుర్తించి కాపాడాల్సిన బాధ్యత పాలకులదేనన్నారు. నేడు దేశంలో అవినీతి, అక్రమాలతో కూడిన రాజకీయాలు సమాజాన్ని, రాజ్యాంగ వ్యవస్థ లను ధ్వంసం చేసేలా ఉన్నాయని, రాజకీయాలంటే కార్పొరేట్ శక్తులు మాత్రమే అనేలా అపహాస్యం చేసేలా ఉన్నాయని, సేవ చేయాలనే యువత ఆలోచనలను నేటి పాలకులు కుతంత్రాలతో నాశనం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు. అందుకే ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఉన్న ప్రజాప్రతినిధులలో ఆర్థిక అరాచకాలు, నేరాలు చేసిన వారే ఉన్నారని ఇది మన దేశ భవిష్యత్‌కు పెను ప్రమాదమన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐ వైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. సత్యప్రసాద్, ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోలోజు లక్ష్మణ్, ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి నెర్లకంటి శ్రీకాంత్, ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, నేతలు మాజీద్, కళ్యాణ్, అనిల్, మహేష్‌లతో పాటు 12జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి అభినందనలు

ఉద్యమకారుల ఐక్య కమిటీ



నవతెలంగాణ-బంజారాహిల్స్

తెలంగాణ ఉద్యమలో అసు వులు బాసిన ఎందరో మహాను భావుల ప్రాణ త్యాగాలతో ఏర్పడ్డ రాష్ట్రంలో త్యాగం ఒకరిది భోగం మరొకరిది అన్నట్లుగా మాజీ సీఎం కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నడూ ఉద్యమకారులను గుర్తి ంచిన పపాన పోలేదని అన్నారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎస్సీ కార్పొరేషన్ పిడమర్తి రవి,ప్రజా సంఘాల జేఏసీ చైర్మెన్,కమిటీ గౌరవ సలహాదారులుగా గజ్జల కాంతంలు మాట్లాడారు. స్కాములు లేని స్కీమ్లు కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో ఏర్పడ్డ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ముందుకు వెళ తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కృషి చేసి రాష్ట్రాన్ని సుభిక్షంగా ఏర్పాటు చేసిన సోనియా గాంధీ, రాహుల్ గాంధీ,రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డిలు సహృదయంతో ఆలోచించి ఉద్యమకారులనూ గుర్తించి వారికి మేలు చేయాలనే ఆశయంతో ఉద్యమకారులు అందరికీ 250 గజాల ఇండ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇవ్వడం ఎంతో హర్షనీయమన్నారు. ఎవరికి ఎటువంటి హెూదాలు స్థాయిలు ఉండవని, అందరూ సరైన రీతిలో పనిచేస్తూ ఉద్యమకారులను తెలుసుకొని వారికి న్యాయం చేకూరే విధంగా కృషి చేయాలని తెలిపారు. కొంతమంది ఉద్యమకారులమని చెప్పుకొని తిరుగుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 33 జిల్లాల ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.

‘ఓయూ ప్రతిష్టను దిగజారుస్తున్న వీసీ’

- 100 పైపర్ మద్యం సీసా బాటిల్ లోగోను పోలి ఉన్న పైలాన్
- లోగోను తొలగించాలని బహుజన విద్యార్థి సంఘాలు, ఓయూ జేఏసీ డిమాండ్



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఆవరణలో ఇటీవలే ప్రారంభించిన వంద సంవత్సరాల పైలాన్‌లో మద్యం సీసాను పోలి ఉన్న లోగోను తొలగించాలని బహుజన విద్యార్థి సంఘాలు, ఓయూ జాక్ వేల్పుల సం జయ్, కొత్తపల్లి తిరుపతిల ఆధ్వర్యంలో మంగళవారం పైలన్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఓయూ వీసీ పదవీకాలం ముగుస్తున్న కొద్దీ హడావుడి గా శిలాఫలకాలు, పైలానుల ప్రారంబోత్సవాల సందడి పెరిగిపోయింద న్నారు. యూనివర్సిటీ ప్రయోజనాలు ప్రతిష్ట ఎలా ఉన్నా వ్యక్తిగత పేరు ప్రయోజనాలే మిన్నగా ఈ కార్యమాలు జరుగుతున్నాయన్నారు. ఓయూలో ఈ మధ్య ప్రారంభించిన వంద సంవత్సరాల పైలాన్ ఏర్పాటు చేయడం మాట ఎలా ఉన్నా ఆ పైలాన్ మాత్రం ఓయూ చరిత్ర సంస్కృతి ఏమాత్రం ప్రతిబింబించడం లేదని, అంతే కాకుండా ఆ పైలాన్ లోగోను ఒక మద్యం బాటిల్ ను ప్రతిబింబించేలా రూపొందించి ఓయూ ప్రతిష్టను దిగజార్చారన్నారు. ఓయూ వంటి వంద సంవత్సరాల పైలాన్‌ను రూపొందించేటప్పుడు ఏమాత్రం ముందుచూపు జాగ్రత్త లేకుండా హడావిడిగా పైలాన్‌ను రూపొందించి ప్రాంభించడం అంటే ఓయూ ప్రతిష్టను దేశంలోనే కాకుండా ప్రపంచంలో కూడా అబాసుపాలు చేసినట్లేనని వారు అన్నారు. ఇప్పటికైనా ఓయూ వీసీ, రిజిస్ట్రార్‌లు మేల్కొని వంద సం వత్సరాల పైలాన్‌లో లిక్కర్ సీసాను పోలి ఉన్న లోగోను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. లేనియెడల బహుజన విద్యార్థి సంఘాలు, ఓయూ జేఏసీగా పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోమాల అంబేద్కర్, బిఎస్ఎఫ్ ఓయు అధ్యక్షుడు,భాస్కర్ కుమార్, సతీష్, ఆనంద్, యుగంధర్, కృష్ణ, సూర్యం తనిష్క, సోనీ, తదితరులు పాలొన్నారు.

వైభవంగా ఆమోదగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

అపోలో ఆస్పత్రి ప్రాంగణంలో వేంచేసి ఉన్న ఆమోదగిరి శ్రీవేంకటేశ్వరస్వామి 36వ వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పద్మ విభూషణ్, అపోలో ఆస్పత్రి గ్రూప్ చైర్మెన్ డాక్టర్ ప్రతాప్ సి.రెడ్డి దంపతులు పాల్గొ ని ప్రత్యేక పర్యవేక్షణలో నిత్యహెూమం, తిరువీ ధి, మూర్తులఅభిశేక కార్యక్రమాలు నిర్వహిం చారు. జరిగినాయి. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ గోవర్ధనం భట్టాచార్య స్వామివారి పరివారంచే కార్యక్రమాలు నిర్వహించారు. అపోలో ఆస్పత్రి గ్రూప్ వైస్ చైర్‌పర్సన్‌ప్రీతారెడ్డి, అపోలో ఆస్పత్రి జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతారెడ్డి, భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించినట్లు తెలిపారు.

మహాత్మజ్యోతి పూలే ఆలోచనలు రేపటి తరానికి అందించాలి : డైరెక్టర్ డా.చలమల్ల



నవతెలంగాణ-ఓయూ

మహాత్మా జ్యోతిబా పూలే ఆలోచనా విధానాన్ని నేటి తరానికి అందించాల్సిన ఆవశ్యకత ఉందని ఉస్మానియా విశ్వవిద్యా లయ జ్యోతిబా పూలే రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ బీసీ సంక్షేమశాఖ సహకా రంతో "నేషనల్ సింపోజియం కమ్ షార్ట్ టర్మ్ రీసెర్చ్ ప్రాజెక్ట్ ప్రజెంటేషన్స్ (2023-2024)" నిర్వహించారు. మహాత్మా జ్యోతిబా పూలే లోతైన భావజాలాన్ని పరిశోధించడం, ఆధునిక సామాజిక - రాజకీయ రంగాల్లో వాటిని అన్వయించటం, విభిన్న దృక్కోణాలను అన్వేషించేందుకు విద్యార్థులు, యువత, పరిశోధకులు కృషి చేయాలని సదస్సులో పాల్గొన్నా పలువురు వక్తలు అభిప్రాయ పడ్డారు. సింపోజియం నిర్వహణకు సహకరించిన ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, ఓయూ వీసీ ప్రొ.డి. రవిందర్, రిజిస్ట్రార్ ఆచార్య పి. లక్ష్మీనారాయణ,కు డాక్టర్ చలమల్ల కృతజ్ఞతలు తెలిపారు. మహాత్మా జ్యోతిబా పూలే ఆలోచనలు-ప్రాక్సిస్, సమకాలీన ఔచిత్యంపై అనే థీమ్‌పై పలువురు పరిశోధకులు తమ పరిశోధనా పత్రాలను సమర్పించారు. వ్యవసా యంపై మహాత్మా జ్యోతిబా పూలే ఆలోచనలు, లెగసీ సమకాలీన పరిస్థితులకు అన్వయించటం అనే అంశంపై కేరళ కొట్టాయంకు చెందిన రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ అంజులిస్ కురియన్ ప్రసంగించారు. పూలే సామాజిక విప్లవ భావజాలం-ప్రభావం, ఆధునిక్ భారత ఆర్థిక, రాజకీయ వ్యవస్థ అనే అంశంపై బళ్లారికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఖాజా మొహినుద్దీన్ మాట్లాడారు. పూలే వ్యవసాయ హేతువాదం- సమకాలీన వ్యవసాయ రంగంపై అనే అంశంపై నిజాం కళాశాల అధ్యాపకులు డాక్టర్ సి. హెచ్ శృతి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి యూజీసీ వ్యవహారాల డీన్ ప్రొ.జి.మల్లేశం హాజరయ్యారు. ప్రొ.సిహెచ్‌శ్రీనివాస్, ప్రొ. మంగు, డాక్టర్ సయ్యదా అజీమ్ ఉన్నీసా, డాక్టర్ ఐ.ఇందిర, డాక్టర్‌బి. అశోక్, డాక్టర్ అమ్మాన్యుయేల్, డాక్టర్ వి. వంశీధర్, డాక్టర్ సృజన ప్రముఖులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నిజాం కళాశాలలో షూటింగ్.. అనుమతుల్లో అక్రమాలు.. భారీగా అవినీతి

- ఓయూ బీఆర్ఎస్వీ నాయకులు



నవతెలంగాణ-ఓయూ

గత 8నెలల క్రితం నిజాం కళాశాలలో ఓ సిని మా షూటింగ్ జరిగిందని, దాని సమాచారం కోసం ఓ యూ ఎస్టేట్ సెల్‌కి వెళ్లి అడిగితే అధికారుల దగ్గర ఎటు వంటి సమాచారం లేదని, ఎటువంటి డిడి, రశీదు లేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని బీఆర్ ఎస్వీ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్సిటీ అధికారులకు తెలియకుండా నిజాం కళాశాలలో భారీగా అక్రమ అను మతులు ఇచ్చిన ప్రిన్సిపల్‌పై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని మంగళవారం ఉస్మానియా యూని వర్సిటీ రిజిస్ట్రార్ లక్ష్మినారాయణకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో లేనిచో బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకులు బారి ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మిథున్, నాగేందర్, అవినాష్‌లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
బుధవారం | మార్చి 20, 2024 | www.navatelangana.com

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-కాప్రా

లయన్స్ క్లబ్, ఏఎస్‌రావు నగర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 'ఉచిత మెగా వైద్య శిబిరాన్ని చిన్న చర్లపల్లిలోని గడ్డం యాదగిరి ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా చర్లపల్లి పీఎస్ ఇన్‌చార్జి సీఐ రవీందర్ లయన్స్‌క్లబ్ సేవలను కొనియాడారు. ఈ శిబిరంలో డాక్టర్ సునీల్ కంటి పరీక్షలు, డాక్టర్ హేమంత్ ఆధ్వర్యంలో దంతపరీక్షలు నిర్వహించారు. సన్ సీడ్ హాస్పిటల్ డాక్టర్లు బీపీ, షుగర్‌తో పాటు చెవి, జనరల్ పరీక్షలు చేసి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ శిబిరంలో 150 మందికి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్, ట్రస్ట్ నాయకులు విజయ కుమార్ కంతేటి , చనమోలు వరప్రసాద్, చందన్ రాజు, మందా సురేష్ కుమార్, డా.హరి గోపాల్, శ్రీదేవి, నాగన్న, సత్తిరెడ్డి, భిక్షపతి, రవికుమార్ తదితరులున్నారు.

'కబ్జాల మల్లారెడ్డిని కాంగ్రెస్‌లోకి తీసుకోవద్దు'



నవతెలంగాణ-బోడుప్పల్

అధికారంలో ఉన్నప్పుడు కన్నుమిన్ను ఎరుగకుండా ఇష్టానుసారంగా మాట్లాడిన మల్లారెడ్డి నేడు అధికారం కోల్పోగానే కాంగ్రెస్‌లోకి వచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని కాంగ్రెస్‌లోకి వస్తే ఖచ్చితంగా అడ్డుకుంటామని బోడుప్పల్ కార్పొరేషన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసర్ల బీరప్ప అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. గతంలో తమపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేసిన మల్లారెడ్డిని కార్యకర్తలుగా అడ్డుకుంటామని హెచ్చరించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష పార్టీల నాయకులను, కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేసి కేసుల పాల్జేశారని పేర్కొన్నారు. అక్రమ ఆస్తులు కాపాడుకోడానికే పార్టీలు మరుతాడని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సీఎం రేవంత్‌రెడిని నానా మాటలు అన్నారని గుర్తు చేశారు. మల్లారెడ్డిని కాంగ్రెస్‌లో చేర్చుకుంటే అధిష్టానం ముందు ఆందోళన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నంబూద్రిపాద్, మల్లు స్వరాజ్యం వర్ధంతి



నవతెలంగాణ-కాప్రా

సీపీఐ(ఎం) కాప్రా సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో ఈఎంఎస్ నంబూద్రిపాద్26వ వర్ధంతి, మల్లు స్వరాజ్యం 2వ వర్ధంతి సభను కమలానగర్ జిల్లా పార్టీ ఆఫీసులో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోమటి రవి నంబూద్రిపాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఐద్వా నాయకురాలు శారద తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కాప్రా సర్కిల్ కార్యదర్శి జి. శ్రీనివాసులు మాట్లాడుతూ..నంబూద్రిపాద్, మల్లు స్వరాజ్యం తమ యావదాస్తులను ప్రజలకు అంకితమిచ్చి ఎన్నో పోరాటాలతో కమ్యూనిస్టు పార్టీ నిర్మాణానికి కృషి చేశారని చెప్పారు. నిజాం సర్కార్‌కు వ్యతిరేకంగా తుపాకితో పోరాడి ప్రజలకు లక్షలాది ఎకరాలు పంపిణీ చేశారని పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోమటి రవి మాట్లాడుతూ.. మల్లు స్వరాజ్యం తన 13 ఏటనే బంధూకు బట్టి భూస్వాములకు, రజాకార్లకు నిజాం సర్కార్‌కు వ్యతిరేకంగా పోరాడిందని తెలిపారు. నేడు బీజేపీ, ఆర్ఎస్ఎస్ సంస్థ రజాకర్ అనే సినిమాను నాటి ముస్లింలకు, హిందువులకు మధ్య జరిగిన పోరాటమని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. నాడు జమీందారులు, జాగిర్దారులకు, భూస్వాములకు వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేసి నిజాం ప్రభుత్వాన్ని కూల్చేశారని చెప్పారు. నాడు హిందువులు, ముస్లింలు ఏకమై నిజాం సర్కార్‌కు వ్యతిరేకంగా పోరాడారని చెప్పారు. ప్రముఖ విజ్ఞాన వేత్త జయప్రకాష్ మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం రగల్చడంలో మల్లు స్వరాజ్యం చైతన్యవంతంగా పనిచేశారని చెప్పారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ చాలా సింపుల్‌గా జీవించారని పేర్కొన్నారు. ప్రముఖ సామాజిక ఉద్యమ నేత ప్రసాద్ బాబు మాట్లాడుతూ స్వాతంత్రం తర్వాత కూడా కమ్యూనిస్టులు ప్రజల్లో మమేకమయ్యారని తెలిపారు. అందులో ఉన్నత వర్గాలలో పుట్టిన వరు ఉప్పటికీ సామాన్య ప్రజల కోసం సర్వం త్యాగం చేశారని తెలిపారు. పార్టీ ఆఫీస్ కార్యదర్శి శ్రీనివాసరావు , శివన్నారాయణ, గిరీష్ తదితదరులు వారి చిత్రపటాలకు పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పిటి చారి, లక్ష్మయ్య శ్రీనివాస్, కోమటి రవి, శారద, గిరీష్, శివన్నారాయణ, శ్రీనివాసరావు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ సమస్యలను పరిష్కరిస్తా : ఎమ్మెల్యే



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని సమస్యలను పరిష్కరిస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కాప్రా డివిజన్‌లోని కృప విల్లాస్, చంద్రపురి కాలనీ ఎక్స్ టెన్షన్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి వారి సమస్యలను వివరించారు. మంచినీరు, సీసీ రోడ్లు, డ్రయినేజీ నిర్మాణం, మ్యాన్ హెూల్స్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. సమస్యలను అధికారులతో మాట్లాడి పనుల పూర్తి అయ్యేలా చూస్తామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో కృపావిల్లాస్ కాలనీ అధ్యక్షుడు మధుకర్ నాయుడు, చంద్రపురి కాలనీ ఎక్స్ టెన్షన్ అధ్యక్షుడు సంతోష్, దామోదర్, మాధవరెడ్డి, భద్రయ్య, నాగేశ్వరావు పాల్గొన్నారు.

మేడ్చల్ మున్సిపాలిటీలో కొనసాగుతున్న ఆడిటింగ్



నవతెలంగాణ-మేడ్చల్

ఘట్కేసర్ మున్సిపాలిటీలో ఇటీవల జరిగిన ఆడిటింగ్‌లో రూ.3 కోట్ల పైన అవినీతి బయటపడిన విధంగానే మేడ్చల్ మున్సిపాలిటీలోనూ బయటపడనున్నట్లుగా తెలుస్తోంది. మంగళవారం జిల్లా ఆడిటింగ్ అధికారి వెంకటేశం ఆధ్వర్యంలో మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో ఆడిటింగ్ కొనసాగింది. ఈ ఆడిటింగ్ ప్రక్రియ మరో రెండు రోజులపాటు కొనసాగుతుందని ఆ తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని జిల్లా ఆడిటింగ్ అధికారి వెంకటేశం తెలిపారు. అకౌంటెంట్ లక్ష్మి మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంతో పూర్తి వివరాలు సేకరించలేదని తెలిపారు. సోమవారం కౌన్సిలర్ మణికంఠ గౌడ్ కాంగ్రెస్‌లో చేరుతున్న సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీలో అవినీతి రాజ్యమేలుతుందని తీవ్ర ఆరోపణలు చేసిన మరుసటిరోజే మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో ఆడిట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఆడిట్‌లో అవినీతి బయటపడితే ఏఏ అధికారులు బలవుతారోనని పలువురు చర్చించుకుంటున్నారు.

ఎమ్మెల్యే మల్లారెడ్డికి శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులు వారిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస రెడ్డి, వైస్ చెర్మెన్ ప్రభాకార్, కౌన్సిలర్లు జైపాల్‌రెడ్డి, బాలరాజు, హేమంత్‌రెడ్డి, పెంటయ్య ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, జనార్దన్‌రెడ్డి, శ్రీహరి, సతీష్ కుమార్, రామ్మోహన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు. మేడ్చల్ బీఆర్ఎస్ మండల నాయకులు యూనీస్ పాషా, మాజీ సర్పంచ్ రాజమల్లారెడ్డి, నూతనకల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు చిన్నోళ్ల భాస్కర్‌లు మల్లారెడ్డి దంపతులను సన్మానించారు.



జర్నలిస్టుల సమస్యలపై టీడబ్ల్యూజేఎఫ్ పోరాటం

- టీడబ్ల్యూజేఎఫ్ సంఘం
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్నయ్య



నవతెలంగాణ-కాప్రా

రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై పోరాటం చేసేది టీడబ్ల్యూజేఎఫ్ సంఘమేనని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్నయ్య అన్నారు. మంగళవారం కుషాయిగూడలో జరిగిన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా టీడబ్ల్యూజేఎఫ్ కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మీడియా రంగంలో పని చేస్తున్న ప్రతి జర్నలిస్టుకి అక్రిడేషన్లతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరికీ ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని కోరారు. రాష్ట్రంలో టీడబ్ల్యూజేఎఫ్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందని, ఇతర యూనియన్లను వ్యక్తుల పేరుతో రాజకీయ నాయకులు గుర్తుపడతారని అన్నారు. మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లాలో సంఘాన్ని అగ్రభాగాన నిలపాలని కోరారు. మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర కార్యదర్శి ఎస్.కె.సలీమా మాట్లాడుతూ.. మేడ్చల్ జిల్లాలో ఎటువంటి ఆటుపోట్లు వచ్చినా నిలబడి తట్టుకునే బలమైన సంఘం మనదేనని తెలిపారు. జిల్లాలో ఉన్న ఐదు నియోజకవర్గాల్లోనూ నియోజకవర్గ కమిటీలు వేసి నిర్మాణాత్మకంగా ముందుకు సాగాలి పిలుపునిచ్చారు. మే 19వ తేదీన మేడ్చల్ జిల్లా మూడో మహాసభలను ఘనంగా నిర్వహించాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ.. వ్యక్తుల కన్నా సంఘం ఎంతో ప్రాధాన్యత కలిగిందని, ఎప్పటికైనా సంఘం కార్యక్రమాలతో ముందుకు సాగాలన్నారు. నియోజకవర్గంలో సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి సి.కల్యాణ్ గత కార్యక్రమాలను వివరించారు. జిల్లా కోశాధికారి బెల్లి అశోక్ మాట్లాడుతూ భవిష్యత్తులో మనం నిర్వహించే కార్యక్రమాలను విజయవంతంగా చేయాలని కోరారు. మే 19వ తేదీన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) మేడ్చల్ జిల్లా 3వ మహాసభలు నిర్వహించాలని టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కమిటీ తీర్మానించింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హరిప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రవి, పటేల్ నరసింహ, మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజు, రోజా రాణి, కార్యవర్గ సభ్యులు జి.అశోక్, శేఖర్, దొమ్మాటి కిరణ్ కుమార్, రామచంద్రమూర్తి, నరేష్, వి.రవి, మమత పాల్గొన్నారు.

అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు చేయాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శంకర్
- నూతన మేయర్‌కు శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ-జవహర్‌నగర్

ఎలాంటి పక్షపాత ధోరణి లేకుండా అన్ని డివిజన్లలో అభివృద్ధి పనులు జరిగేలా చూడాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోటపల్లి శంకర్ అన్నారు. జవహర్ నగర్ నూతన మేయర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన దొంతగాని శాంతి కోటేష్ గౌడ్‌ను మంగళవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి, మండల సహాయ కార్యదర్శి మోతే రాజేశ్వరి, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు లక్ష్మణ్, గిరిజన సమైక్య జిల్లా అధ్యక్షురాలు శ్యామల, లత, ఏఐటీయూసీ కాప్రా మండలాధ్యక్షుడు ఏ.ఎల్లయ్య, సీపీఐ నాయకులు నరసింహ, మహిళా సమైక్య నాయకురాలు పి పద్మమ్మ, కవిత తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని సెక్రెడ్ హార్ట్ కాన్వెంట్ స్కూల్

- చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ధర్నా



నవతెలంగాణ-బోడుప్పల్

డోనేషన్ల పేరుతో అక్రమ వ్యాపారం చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా స్కూల్‌లో పుస్తకాలు అమ్ముతూ వ్యాపారం చేస్తున్న సెక్రెడ్ హర్ట్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ. అన్వర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏఐఎస్ఎఫ్ అధ్వర్యంలో పీర్జాదిగూడలోని పాఠశాల ముందు బైటాయించి ఫీజులు, డోనేషన్ల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడడమే కాకుండా పాఠశాలలో పాఠ్యపుస్తకాలు అమ్ముతూ విద్యా వ్యాపారం చేస్తున్నారని దీనిపై విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మేడిపల్లి మండలంలోని అనేక పాఠశాలలు ఇదే పద్ధతి అవలంబిస్తున్నాయని తెలిపారు. ఇప్పటికైనా విద్యా శాఖ అధికారులు పర్యవేక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు హరీష్, నాయకులు సాయి, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

రిలయన్స్‌స్మార్ట్, రత్నదీప్ మాల్స్‌లో అధికారుల తనిఖీ



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్‌లోని రిలయన్స్ స్మార్ట్, రత్నదీప్ షాపింగ్ మాల్స్‌తో పాటు పలు మాల్స్‌ల్లో డీసీ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఫుడ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీకాంత్ తనిఖీలు మంగళవారం నిర్వహించారు. మాల్స్‌లో ఔట్ డేటెడ్ ప్యాకేడ్ ఫుడ్స్ అమ్ముతున్నారని ఫిర్యాదుల మేరకు సూపర్ మార్కెట్లపై తనిఖీలు చేపట్టారు. వినియోగదారులు ఎక్స్‌పైరి డేట్ చూసుకొని ఫుడ్ ఐటమ్స్ కొనాలని సూచించారు.

ప్రభుత్వ నిర్ణయంపై ఎన్ఎస్ఏఐ ఆందోళన



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాబోయే ఖరీఫ్ సీజన్ (2024-25)లో బీటీ పత్తి హైబ్రిడ్ విత్తనాల ధరను కేవలం నామ మాత్రంగానే పెంచుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై నేషనల్ సీడ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఏఐ) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా నేషనల్ సీడ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ మండవ ప్రభాకర్‌రావు మాట్లాడుతూ పరిశ్రమ అంచనాలకు భిన్నంగా తీసుకున్న ఈ నిర్ణయం విత్తన కంపెనీలకు పెను సవాళ్లను విసురుతుందని, భవిష్యత్‌లో దేశవ్యాప్తంగా రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయలేకపోయే ప్రమాదం ఉందని తెలిపింది. ప్రస్తుత సంక్షోభం నుంచి పత్తి విత్తన పరిశ్రమను రక్షించడానికి, పత్తి విత్తన పరిశ్రమ తగినంతగా విత్తనాలను ఉత్పత్తి చేయడానికి, కొత్త పత్తి హైబ్రిడ్ / వంగడాల అభివృద్ధి కోసం పరిశోధన, అభివృద్ధిలో పెట్టుబడి పెట్టడానికి 450 గ్రాముల ప్యాకెట్‌కు కనీసం రూ.147 చొప్పున పెంచాలని పరిశ్రమ సూచించిందని తెలిపారు. రూ.147 పెంపును పరిగణనలోకి తీసుకున్నా పత్తి రైతుల స్థూల వ్యవసాయ ఆదాయంలో విత్తన వ్యయం సుమారు 4-4.5శాతం మాత్రమే ఉంటుందని, రైతులు ఎకరానికి 1.5 నుంచి 2 ప్యాకెట్ల విత్తనాలు వేసి ప్రస్తుత పత్తి ధర ప్రకారం ఎకరాకు సుమారు రూ.45,000 నుంచి రూ.50,000 వరకు సంపాదిస్తారని తెలిపారు. హైబ్రిడ్ మొక్కజొన్న, హైబ్రిడ్ సజ్జ, హైబ్రిడ్ వరి, ఆవాలు, గోధుమ వంటి ఇతర వాణిజ్య పంటలపై ఒక రైతు చేసే ఖర్చుకు అనుగుణంగానే ఇది కూడా ఉంటుందని తెలిపారు.

రాగిడి లక్ష్మారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపిద్దాం



- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

నవతెలంగాణ- నేరేడ్‌మెట్

మల్కాజిగిరి నియోజకవర్గం లోక్‌సభ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని సరస్వతి ఫంక్షన్ హాల్‌లో రావుల అంజయ్య అధ్యక్షతన నిర్వహిం టచిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీ రెడ్డితో గెలిపించుకుని మరో మారు 'కారు' సత్తా చాటుదామని పిలుపునిచ్చారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. అనంతరం రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్‌తోనే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ ఎస్ అధికారంలోకి వస్తుందని, పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు దిశగా పయనిస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అల్వాల్ కార్పొరే టర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు సబిత అనిల్ కిషోర్ గౌడ్, మీనాఉపేందర్ రెడ్డి, సునీతరాము యాదవ్, జవహర్ నగర్ కార్పొరేటర్ ఏ.కే. మురేష్, మాజీ కార్పొరేటర్లు, జగదీష్ గౌడ్, ఆకుల నర్సిం గరావు, సీనియర్ రావుల అంజయ్య, బద్దం పరశురాం రెడ్డి, వెంకన్న, అమీనుద్దీన్, హనుమంతు రావు, మధు సూధన్‌రెడ్డి, కరంచంద్, పరమేష్, రమేష్, నరేందర్ రెడ్డి, చిన్నా యాదవ్, వీరేశం, శివా కుమార్, శ్రీనివాస్, సత్తయ్య, శ్రీనివాస్‌గౌడ్, సతీష్, శ్రీధర్, బైరు అనిల్, చంద్రమౌళి, ఇబ్రహీం, భాగ్యనంద, ఉస్మాన్, వీఎస్.రాజు, ఉపేందర్, ఆతిక్, ఫరీద్, ప్రభా కర్, నర్సింగ్‌రావు, అరుణ్, వాసు తదితరలున్నారు.

డ్రయినేజీ సమస్యలు లేకుండా పరిష్కారం



నవతెలంగాణ-ఘట్కేసర్

డ్రయినేజీ సమస్యలు లేకుండా పరిష్కారం చేసినట్లు ఘట్కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో రూ.9 లక్షలతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రయినేజీ పనులను స్థానిక వార్డు కౌన్సిలర్ జహంగీర్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. కొన్నేండ్లుగా13వ వార్డులో డ్రయినేజీ నీరు రోడ్డుపైకి ప్రవహించడంతో వార్డు ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. పనులను నాణ్యతో పూర్తి చేయా లని అధికారులను, కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ 18వ వార్డు కౌన్సిలర్ కుతాద రవీందర్, మాజీ ఉప సర్పంచ్ యాదగిరి యాదవ్, నాయకుడు సిరాజ్, వర్క్స్ ఇన్‌స్పెక్టర్ సన్నీ, రాకేష్, కాంట్రాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

యువత అవకాశాలను వినియోగించుకోవాలి



- సంస్కృతిలో జాబ్ మేళాకు విశేష స్పందన
- 185 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపిక

నవతెలంగాణ-ఘట్కేసర్

నేటి యువత వచ్చినా అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత శిఖరాలను అందిపుచ్చుకోవాలని సంస్కృతి కళాశాల యాజమాన్యం పేర్కొన్నారు. ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్‌లో గల సంస్కృతి పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్లేస్మెంట్ అధికారి నీలం సింగ్ మాట్లాడుతూ పది ప్రముఖ కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు పాల్గొన్న జాబ్ మేళాలో కళాశాల పాలిటెక్నిక్ విద్యార్థులు 400 మంది అభ్యర్థులు పాల్గొనగా 185 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కే.శివకేశవరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉదయ్‌కిరణ్, జాబ్ మేళా ప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధే లక్ష్యం : కార్పొరేటర్ సతీష్‌కుమార్



నవతెలంగాణ-జవహర్‌నగర్

డివిజన్ అభివృద్ధే లక్ష్యంగా ముం దుకెళ్తున్నామని కార్పొరేటర్ సతీష్ కుమార్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలో కొన్ని రోజులుగా నీటి సమస్య ఉందని కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన మంగళ వారం హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ బోర్డు డివిజన్ జనరల్ మేనేజర్ సాయినాథ్‌తో కలిసి డివిజన్‌లో పర్యటించారు. కాలనీలో నీటి సమస్యను గుర్తించిన వాటర్ బోర్డు అధికారులు రెండు వారాల్లో సమస్యను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో మేనేజర్ కౌశిక్, లైన్‌మెన్ పరశురాం, డివిజన్ ప్రజలు లక్ష్మీ, విజయ, పద్మ, రాధిక, అనిత, కృష్ణ, రమేష్ గౌడ్, సత్య నారాయణ, సంపత్, వెంకట్, మీనా, బాబు ఉన్నారు.



సాయి రామ్ నగర్ కాలనీలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి బోర్ మోటార్ ఏర్పాటు చేయించారు. హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ ఏఈ రోహిత్ ఇటీవల బోర్ మోటార్ రిపేర్‌కు రావడంతో దానిని బాగు చేయించి మంగళవారం ఫిట్టింగ్ చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ మచ్చ శ్రీకాంత్ గౌడ్, పవన్, కాలనీ వాసులు గోగారావు, నరేందర్, బాబు, సోమనాథ్, అలీ, మహిళలు పాల్గొన్నారు. -నవతెలంగాణ,కాప్రా



జవహర్ నగర్ నూతన మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్‌ను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన దమ్మాయిగూడ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు ఈగ శ్వేతా రాజు దంపతులు.
-నవతెలంగాణ,జవహర్ నగర్

ప్రధాని మోడీని కలవడం నా అదృష్టం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీని సోమవారం నగరంలోని బేగంపేట విమానాశ్రయంలో కలవడం నా అదృష్టమని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, రంగారెడ్డినగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు పరిష వేణు సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా మోదిని కలవాలన్న నా కల ఫలించిందన్నారు. బీజేపీ పార్టీలో గత కొన్నేండ్లుగా అంకితభావంతో పనిచేస్తున్నందుకు ఇంత మంచి అవకాశాన్ని కల్పించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగారపు కిషన్ రెడ్డికి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు.

బాలానగర్‌లో పోలీసులు విస్తృత తనిఖీలు



నవతెలంగాణ- బాలానగర్

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సీఐ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో పారిశ్రామిక ప్రాంతంలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత వివిధ ప్రాంతాలలో ముమ్మరం తనిఖీలు చేస్తున్నారు. ఈ సందర్భంగా సీఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ ఈ తనిఖీలు ఎవరిని ఇబ్బంది పెట్టడానికి కాదని, రూ. 50 వేలకు పైగా నగదు ఉంటే డబ్బు కానీ, ఆ నగలను కాని జప్తు చేయాల్సి ఉంటుందని తెలిపారు. తర్వాత సరైన పత్రాలు చూపించి డబ్బును తీసుకు వెళ్లాల్సి ఉంటుందని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విధంగా తనిఖీలు ప్రతిరోజు నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. ఈ తనిఖీల్లో బాలానగర్ పోలీసులు పాల్గొన్నారు.

ప్రసూన్న నగర్ సంక్షేమ సంఘం, రామాలయ ఆలయ కమిటీ నూతన సభ్యుల ఎన్నిక



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద 132-జీడిమెట్ల డివిజన్ ప్రసూన్న నగర్ నూతన సంక్షేమ సంఘం కార్యవర్గం సభ్యులు, శ్రీశ్రీశ్రీ కోదండ రామాలయం దేవాలయ నూతన పాలకవర్గం సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్‌ను మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ప్రసూన్న నగర్ కాలనీవాసులు మాట్లాడుతూ గత పదేండ్ల కాలంలో కాలనీలో నెలకొని ఉన్న సమస్యలను అన్నింటిని మీరు పరిష్కరించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన సంక్షేమ సంఘానికి ముందుగా నా శుభాభినందనలు, రానున్న రోజుల్లో కాలనీ అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు.

ప్రసూన్న నగర్ నూతన సంక్షేమ సంఘం : అధ్యక్షులు - రాంచందర్, ప్రధాన కార్యదర్శి - సిద్ధులు గౌడ్, కోశాధికారి- జి.రమేష్, సభ్యులు ఆర్.సుబ్బారావు, కె. నాగేంద్రబాబు తదితరులు ఉన్నారు.

శ్రీ కోదండ రామాలయం దేవాలయ నూతన పాలకవర్గం : అధ్యక్షులు- జి.సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి- నాగచంద్రారెడ్డి, కోశాధికారి మద్దిలేటి, సభ్యులు సీ.కే.ఆశ, యు. సుజాత, శైలజ, ఉన్నారు.

ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఐపీఎల్-2024 క్రికెట్ పోటీలకు భారీ బందోబస్తు



- ఈ నెల 27న ఉప్పల్‌లో సన్ రైజర్స్, ముంబై ఇండియన్స్ జట్ల మధ్య తొలి మ్యాచ్
- క్రికెట్ అభిమానులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు
- రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో జరగనున్న ఐపీఎల్-2024 క్రికెట్ మ్యాచ్‌లకు భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తామని రాచకొండ సీపీ తరుణ్‌జోషి తెలిపారు. ఈ నెల 27న ఉప్పల్‌లో సన్ రైజర్స్, ముంబై ఇండియన్స్ జట్ల మధ్య తొలి మ్యాచ్ సందర్భంగా మంగళవారం నేరేడ్‌మెట్‌లోని కమిషనరేట్‌లో భద్రతా ఏర్పాట్లపై డీసీపీలు, ఏసీపీలతోపాటు సన్ రైజర్స్ ప్రతినిధులతో సీపీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రాచకొండ కమిషనరేట్ పరిధిలో జరుగనున్న మ్యాచ్‌ల నిర్వహణకు అవసరమైన అన్ని రకాల సెక్యూరిటీ పరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. టికెట్ల పంపిణీలో ఎటువంటి గందరగోళం లేకుండా చూడాలని ఐపీఎల్ నిర్వహణ బందానికి సూచించారు. ప్రేక్షకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అవసరమైన పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. సాధారణ వాహనదారుల రాకపోకలకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా, ఉప్పల్ ప్రధాన రహదారి మీద ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా అన్ని జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశాలిచ్చారు. స్టేడియం పరిసరాల్లో సీసీటీవీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతీ ఒక్కరి కదలికలు సీసీటీవీ కెమెరాల్లో నిక్షిప్తం అవుతాయని పేర్కొన్నారు. నకిలీ టికెట్లు అమ్మేవారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని, టికెట్ల పంపిణీ పూర్తి పారదర్శ కంగా జరుగుతుందని, ఎటువంటి పుకార్లనూ నమ్మవద్దని తెలిపారు. ఈ సమావేశంలో డీసీపీలు పద్మజ, కరుణాకర్, మనోహర్, ఎస్‌వోటీ అదనపు డీసీపీ నరసింహా రెడ్డి, ఏసీపీలు శ్రీధర్ రెడ్డి, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విల్లాల నిర్మాణాల స్థలసేకరణలో సహాయం చేశా



- ఎంబరి ఆంజనేయులు

నవతెలంగాణ-దుండిగల్

మల్లంపేట్‌లోని శ్రీనివాస కన్స్ట్రక్షన్స్ యాజమాన్యం విజయలక్ష్మి ఈ వెంచర్ చేసే చేసేందుకు స్థలం సేకరణ కోసం నేను రియల్ ఎస్టేట్ వృత్తిలో భాగంగా, మల్లంపేటలో అభివృద్ధి జరుగుతుందని ఇటీవల ఏపీఆర్ వంటి సంస్థలు రావడంలో మరింత అభివృద్ధిని ఆకాంక్షించానే తప్ప.. ఎవరిపై వ్యక్తిగత కక్ష అనేది లేదని నాయకులు ఎంబరీ ఆంజనేయులు తెలిపారు. శ్రీనివాస కన్స్ట్రక్షన్స్ యాజమాన్యం ఇటీవల విల్లాల బాధితులు ఐదు రోజులుగా సమస్యలు పరిష్కరించాలంటూ నిరసన తెలియజేస్తున్న నేపథ్యంలో సదరు యాజమాన్యం విజయలక్ష్మి సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కౌన్సిలర్ భర్త ఆంజనేయులును మంగళవారం జీఎల్‌సీ శిబిరం వద్ద ఏంబరి ఆంజనేయులు బాధితులతో కలిసి మాట్లాడారు. మొదట వెంచర్ కోసం ఎంతో సహాయం అందించామనీ పార్కు స్థలం కొరకు ఇక్కడ చూపించిన విషయము వాస్తవమే నని అన్నారు. 2021లో అట్టి స్థలం అమ్మినది తనకు తెలియదని, అలాగే క్లబ్ హౌస్ నిర్మాణం తనే చేసిందని దాని ముందుగల ప్రభుత్వ స్థలంలో ప్రహరీ గేటు నిర్మాణం చేద్దామని తెలియజేసింది. మహిళలపై పార్కు విషయంలో దౌర్జన్యంగా రావడంపై అందరు మహిళలు దృష్టికి తీసుకురావడంతో తాను వచ్చానని పేర్కొన్నారు.అంతే కాకుండా ఇకపై బాధితులు సమస్యలపై పరిష్కారమయ్యే వరకు వారికి అండగా నిలిచి సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తానని తెలిపారు.

విలేకరుల సమావేశంలో పాల్గొన్న జీఎల్ సీ విల్లాల బాధితులు మాట్లాడుతూ లక్షల్లో రూపాయలు వెచ్చించి కనీస వసతులు లేని గృహాలలో నివసిస్తున్నామని తామందరం విలాస వంతమైన సౌకర్యాలను ఆశించడంలేదన్నారు. ముఖ్యంగా వాటర్, విద్యుత్, తాగునీరు, డ్రయినేజీ లాంటి కనీస సౌకర్యాలు కల్పించాలని బిల్డర్‌కు విజ్ఞప్తి చేశారు. కనీస సౌకర్యాలు కల్పిస్తే బకాయిలు చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కాలనీలో రౌడీలు ప్రవేసిస్తూ పార్కులు ధ్వంసం చేసి మహిళలను, పిల్లలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఈ విషయమై బిల్డర్ విజయలక్ష్మిని వివరణ కోరగా.. ఇప్పటి వరకు 60 విల్లాలకు మాత్రమే ఓసి ఇచ్చామ న్నారు.పెండింగ్ పనులను కాంట్రాక్టర్లకు అప్పగించామని నిర్ణీత గడువులోగా పూర్తి చేసి అందరికి అప్పగిస్తామన్నారు. పనులు చేస్తున్న కాంట్రాక్టర్లను అసోసియేషన్ పేరుతో అడ్డుకోవడం సరికాదన్నారు. రాజకీయ నాయకుల అండతో కాలనీ వాసులు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ఆరోపించారు.

పౌరాణిక నాటక దృశ్యాలు కనులకు పసందు



నవతెలంగాణ-కల్చరల్

తిరుపతి వేంకట కవులు రచించిన పాండవోద్యోగ విజయాలులోని కృష్ణ రాయబారం ఘట్టంలోని బావా ఎపుడు వచ్చితీవు, జెండా పై కపిరాజు, అలిగుటయే ఎరుంగనీ వంటి పద్యాలు నాడు తెలుగు వారి నాలుకల పై కదలాడేవి. ఆ పద్యాలను గుర్తు చేస్తూ శివాని ఆర్ట్స్ అసోసియేషన్, వై.ఎస్.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ త్యాగరాయ గానసభ ప్రధాన వేదిక పై శ్రీ కృష్ణ రాయబారంతో పాటు కళా రాజ్యం నాటక సంస్థచే రామ భక్త హనుమాన్ నాటకం కూడా ప్రదర్శించారు. ఈ నాటకం లో ఆంజనేయుడుగా మున్నంగి జగన్ గరుత్మంతుడు సాల్వా చారి, నారదుడుగా గాబ్రిల్ సత్యభామగా సాయి లక్ష్మి నవ రస నటన ప్రదర్శించారు. కృష్ణ రాయబారం నాటకంలో కృష్ణునిగా మున్నంగి దయాకర్, దుర్యోధనునిగా సాంబ శివ రెడ్డి పాటా పోటీగా పద్య రాగాలాపన తో ప్రేక్షకుల ప్రశంస పొందారు. ఇతర పాత్రల్లో మల్లాది వెంకట రమణ,శ్రీ రామ్,మంగపతి తదితరులు నటించారు. తెలంగాణ ప్రాచీన కళా రూపం చెన్నయ్య, పుల్లయ్య ల బందం చిందు యక్షగానం ప్రదర్శించారు. అనంతరం జరిగిన సభలో తెలంగణ మూవీ టీవీ.డిజిటల్ ఆర్టిస్ట్ యూనియన్ నటుడు పథ్వీ రాజ్ ప్యానల్‌లో గెలుపొందిన నూకరాజు,రామ మోహన్, కుటుంబ శర్మ,పద్మ రేఖ తదితరులను సత్కరించారు. సంస్థ స్థాపకుడు పరమేశ్వర్ శివ జంగయ్య గౌడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేద్దాం

- క్షేత్రస్థాయిలో సిబ్బందిని అప్రమత్తం చేసిన హైదరాబాద్ సీపీ
- మంగళవారం ప్రత్యేకంగా నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో దిశానిర్దేశం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పూర్తిచేస్తామని హైదరాబాద్ పోలీస్‌కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అందరి సమన్వయంతో ముందుకెళ్తామని క్షేత్రస్థాయిలో సిబ్బందికి, అధికారులకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస రెడ్డి, లోక్ సభ- 2024 ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్ల సంబంధించి సిటీ పోలీస్ కమిషనరేట్‌లోని అన్ని విభాగాలకు చెందిన కానిస్టేబుల్స్ నుండి అదనపు సీపీస్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంగళవారం బంజారాహిల్స్‌లోని సీసీసీలో నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో అధికారులకు దిశానిర్దేశం చేశారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రవర్తనా నియమావళి అమలులో ఉందని, ఏదైనా ఉల్లంఘన జరిగితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీ సూచించారు. అక్రమంగా తరలిస్తున్న నగదు, మద్యంతోపాటు మాదకద్రవ్యాలు తదితర వస్తువులపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ పని విధానం మరింత మెరుగుపర్చుకోవా లన్నారు. ఎన్నికలు ముగిసే వరకు లైసెన్స్ పొందిన ఆయుధాలను తీసుకెళ్లడాన్ని నిషేధించాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన వివిధ అనుమతుల కోసం సువిధ పోర్టల్‌లో రాజకీయ పార్టీల నుంచి స్వీకరించిన దరఖాస్తులను గడువులోగా క్లియర్ చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం అందరూ భారత ఎన్నికల కమిషన్‌కు డిప్యూటేషన్ కింద పనిచేస్తున్నారని తెలిపారు. అక్రమంగా నగదు, మద్యం, ప్రవాహానికి అడ్డుకట్ట వేసేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వైలెన్స్ బందాలు పనిచేస్తున్నాయన్నారు. నగదు స్వాధీనం కేసులను పరిష్కరించడానికి అప్పిలేట్ అథారిటీగా హైదరాబాద్ డీఇఓ ద్వారా జిల్లా గ్రీవెన్స్ కమిటీని ఏర్పాటు చేసినట్టు గుర్తు చేశారు. రూ. 10 లక్షల కంటే ఎక్కువ నగదు స్వాధీనం చేసుకున్నట్టయితే ఆదాయపు పన్ను శాఖకు తెలియజేయాలని తెలిపారు. వాహనాల ఆంక్షలు, లౌడ్ స్పీకర్‌లు, కాన్వాయ్‌లోని వాహనాల సంఖ్య, బారికేడ్‌ల ఖర్చు మొదలైన వాటిపై సంబంధిత అభ్యర్థి, రాజకీయ పార్టీ భరించవలసి ఉంటుందన్నారు. ఇప్పటికే సరిహద్దుల్లో 18 చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. నగదు, మద్యం మొదలైన వాటి తరలించడాన్ని నిరోధించడానికి ఇంటర్ కమిషనరేట్ సరిహద్దుల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేశామని తెలిపారు. అంతేకాకుండా సీఏపీఎఫ్ 6 బృందాలు పనిచేస్తుండగా, సీఐఎస్ఎఫ్ 5, సీఆర్‌పీఎఫ్ ఒక కంపెనీలకు చెందిన సిబ్బంది ఇంటర్ కమిషనరేట్ చెక్‌పోస్టుల వద్ద పనిచేస్తున్నాయని వివరించారు. ఈ బృందాలు వాహన తనిఖీలు, ఫ్లాగ్ మార్చ్‌లు, నాకాబందీల వద్ద విధులు నిర్వహిస్తున్నాయని తెలిపారు. పునరావత నేరస్థులు, పాత నేరస్తులు, రౌడీ షీటర్‌లు, మతపరమైన నేరస్థులు, గత ఎన్నికలల్లో నేరాలకు పాల్పడిన వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అలాంటి వారిని బైండోవర్ చేయాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులందరికి దిశానిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సీఏపీఎఫ్, సీఐఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్‌తోపాటు తదితర అధికారులు పాల్గొన్నారు.

ఉత్తమ కన్జ్యూమర్ యాక్టివిస్ట్‌గా రామగిరి హరిబాబు





నవతెలంగాణ-సిటీబ్యూరో

అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల హక్కుల సంస్థ జాతీయ అధ్యక్షులు నవీన్‌శర్మ ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో సీఆర్‌వో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామగిరి హరిబాబు 120 మంది సంస్థ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా 2023లో తెలంగాణలో నిర్వహించిన వినియోగ దారుల హక్కుల అవగాహనా సదస్సులు, వినియోగ దారుల హక్కులను పరిరక్షించే విషయంలో రామగిరి హరిబాబును నవీన్ శర్మ 2023-24 ఉత్తమ కన్జ్యూమర్ యాక్టివిస్ట్‌గా గుర్తించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా వచ్చిన మాజీ యూనియన్ మినిస్టర్ సంజయ్ పాశ్వాన్, జాతీయ కమిటీ చేతుల మీదుగా అవార్డును అందించారు. ఈ సందర్భంగా రామగిరి హరిబాబు మాట్లాడుతూ తెలంగాణలో వినియోగదారులు వారికి ఉన్న హక్కుల పట్ల అవగాహన, వినియోగదారుల యూనిటీ లేక వ్యాపారస్తులు చేతుల్లో తరచూ మోసానికి గురవుతున్నారని తెలిపారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో ఆహార కల్తీ ఎక్కువగా ఉండటంతో వినియోదారులు అనారోగ్యానికి గురవుతున్నారని తెలిపారు. ఎప్పటికప్పుడు తమ దష్టికి వచ్చిన ఆహార కల్తీ వస్తువు ఏదైనా సరే అవగాహనా సదస్సులు నిర్వహిస్తామని, సోషల్ మీడియా ద్వారా వినియోగదారులను అవగాహన పరుస్తుంటా మని తెలిపారు. తాము సుమారు 400 మంది, 10 జిల్లాల్లో సంస్థ కమిటీ సభ్యులుగా పని చేస్తున్నామనీ, తమ దష్టికి వచ్చిన వినియో గదారుల సమస్య ఏదైనా సరే వాళ్ళ హక్కులను పరిరక్షించే విధంగా సలహాలు, సూచనలు ఇస్తూ వారి హక్కులకు భంగం కలగకుండా చూస్తున్నా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జి.శివకుమార్, ఆర్.రాజేష్, ప్రభాకర్, క్రిస్టఫర్, మహిళా విభాగం అధ్యక్షురాలు ఆకుల కవిలత, వరాల జ్యోతి, జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్, చిగుళ్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ దేశాలు భారత్ వైపే చూస్తున్నాయి



- లండన్ వాసులు

నవతెలంగాణ - బంజారా హిల్స్

జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో ప్రధాని మోడీ మరో సారి విజయం సాధించాలని కోరుతూ లండన్ బీజేపీ నాయకుల నేత్రత్వంలో భారీ కార్ ర్యాలీ నిర్వహించారు. సుమారు రెండు వందల కార్లతో లండన్‌లోని ప్రధాన వీధుల గుండా మోడీకి మద్దతుగా నినాదాలు చేస్తూ వందలాది మంది ఎన్ ఆర్‌ఐలు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లండన్ బీజేపీ ప్రతినిధులు గుండా షణ్ముఖ, సురేష్ మంగళగిరి మాట్లాడుతూ ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తుంది అని, అందుకు కారణం మోడీ పదేండ్ల పని తీరు అన్నారు. దేశ భవిష్యత్తు, దేశ యువత భవిష్యత్తు కోసం మరోసారి భారత్‌లో మోడీ ప్రధాని కావాల్సిన అవసరం ఉంది అన్నారు. భారత్‌లోని ఓటర్‌లకు మోడీ ప్రధాని కావాలన్న సందేశాన్ని ఇవ్వడం కోసం లండన్‌లో కార్ ర్యాలీ నిర్వహించనిట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులి వెంకట్ వేణు, కలకోట, వివేక్ తులసి, అశ్విన్ విశ్వస్, శ్రవణ్ తదితరులు ర్యాలీ పర్యవేక్షలో పాల్గొన్నారు.

వాటర్ కూలర్‌ను ప్రారంభించిన బండి



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలో స్థానిక కాంగ్రెస్ నాయకులు పులి శ్రీకాంత్ గౌడ్, పులి శివకుమార్ గౌడ్, సంయుక్తంగా ఏర్పాటు చేసిన వాటర్ కూలర్‌ను కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాకపోకలు సాగించే బాటసారులకు వేసవిని దృష్టిలో ఉంచుకుని చల్లని స్వచ్ఛమైన తాగునీటి అభినందణీయమని ప్రశంసిం చారు. పులి శ్రీకాంత్ గౌడ్, పులి శివ కుమార్ గౌడ్‌లను అభినందిస్తు వేసవిలో పాదచారుల దాహార్తిని తీర్చ డానికి చల్లని నీరు అందించడానికి వాటర్ కూలర్‌లను ఏర్పాటు చేసి, ప్రజలకు ఇలాంటి సేవలు అందించడం అభినందనీయం అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ఒక మంచి అభిప్రాయం ప్రజలకు ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి సత్యం శ్రీరం గం, పుష్పారెడ్డి, కొప్పిశెట్టి దినేష్ కుమార్, శేరి సతీష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

యువకుడు దారుణ హత్య



నవతెలంగాణ -నాగోల్

గొంతు కోసి కత్తితో పొడిచి యువకున్ని హత్య చేసిన దారుణ సంఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటు చేసుకుంది. నాగోల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగోల్ డివిజన్ పరిధిలోని మూసి పరివాహక ప్రాంతమైన లక్ష్మీనరసింహ కాలనీ నిర్మానుష్య ప్రాంతంలో మల్లికార్జున్ (28) ఏడు సంవత్సరాల క్రితం ఇతర మతానికి చెందిన అమ్మాయిని ప్రేమ వివాహం చేసుకొని బండ్లగూడ ప్రాంతంలో నివాసం ఉంటూ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం ఉదయం 10 గంటల ప్రాంతంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి ఇంటి వద్దకు వచ్చి మల్లికార్జున్‌తో పని ఉందని బైక్‌పై ఎక్కించుకొని వెళ్లినట్టు మృతుని తల్లి లలితా కరుణాకర్ తెలిపింది. సాయంత్రం మూడున్నర గంటల ప్రాంతంలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తి తన కొడుకును హత్య చేసి చంపి మూసి ప్రాంతం పక్కన పడేసిన్నట్టు అల్లుడు సోను ద్వారా తెలుసుకున్న లలితా కరుణాకర్ ఆ ప్రాంతానికి వెళ్లి చూడగా మల్లికార్జున్ చనిపోయి కనిపించాడు. దాంతో ఆమె బోరున విలపించింది. తన కొడుకును గొంతు కోసి కత్తితో కడుపులో పొడిచి హత్య చేసిన వారిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరుతూ ఆమె నాగోల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు.

కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ నాయకుడు శ్రీ గణేష్



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బీజేపీ ఇన్‌చార్జి ఎన్ శ్రీ గణేష్ మంగళవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీలో చేరారు.

టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ నివాసంలో జరిగిన కార్యక్రమంలో గణేష్‌కు మహేష్ కుమార్ గౌడ్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావ్ తదితరులు ఉన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గ బీజేపీ 2023 డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో శ్రీ గణేష్ రెండోసారి చేరి ఎమ్మెల్యేగా పోటీ చేసి రెండో స్థానంలో కైవసం చేసుకున్నారు. అంతకుముందు శ్రీ గణేష్ కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాడు. కాంగ్రెస్ పార్టీ అప్పుడు టికెట్ కేటాయించకపోవడంతో బీజేపీలో చేరారు. అప్పుడు సాయన్నకు టికెట్ ఇవ్వడంతో 2018లో మొదటిసారిగా బీజేపీలో చేరారు. పోటీ చేసి మూడో స్థానం దక్కించుకున్నారు. ఆ తర్వాత బీజేపీ నుంచి బీటఆర్ఎస్‌లో చేరారు. టికెట్ ఇవ్వడంతో బీఆర్ఎస్‌లో చేరారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్ ఆశించిన టికెట్ కన్ఫామ్ కాకపోవడంతో మళ్లీ చివరి సమయంలో బీజేపీలో చేరి పోటీ చేసి బీఆర్ఎస్ అభ్యర్థికి లాస్య నందితకు గట్టి పోటీ ఇచ్చి రెండో స్థానంలో నిలిచారు. అప్పటి నుంచి బీజేపీలో క్రియాశీలకంగా పని చేస్తూ వచ్చారు. ఈసారి కూడా బీజేపీ ఎన్నికలలో గణేష్‌కు టికెట్ ఇచ్చే అవకాశాలు ఉన్నప్పటికీ శ్రీ గణేష్ ఆకస్మికంగా పార్టీ మారి బీజేపీ నాయకులు అవాక్కయ్యేలా చేశారు. శ్రీ గణేష్ తొలుత కాంగ్రెస్ పార్టీలోనే అనేక పదవులు చేపట్టి, అప్పుడు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో బయటకు వచ్చేశారు, ఏదేమైనప్పటికీ మళ్ళీ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం రావడంతో శ్రీ గణేష్ తన సొంత పార్టీకి వెళ్లిపోతున్న వెళ్లిపోయినట్లు ఆయన అనుచరులు చెబుతున్నారు.

మాక్సిమా సేవింగ్స్, కరెంట్ అకౌంట్స్ పరిచయం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రముఖ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, ప్రీమియం కస్టమర్ సెగ్మెంట్ కోసం మాక్సిమా సేవింగ్స్ అకౌంట్, బిజినెస్ మాక్సిమా కరెంట్ అకౌంట్‌ను పరిచయం చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ కొత్త ఆఫర్‌లు వివిధ రకాల సేవలు, ప్రయోజనాలను అందించడం ద్వారా కొత్త, ఇప్పటికే ఉన్న కస్టమర్‌లకు బ్యాంకింగ్ అనుభవాన్ని మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఎండీ అండ్ సీఈఓ ఇట్టిరా డేవిస్ మాట్లాడుతూ "ఈ అకౌంట్స్ కొత్త, ఇప్పటికే ఉన్న మధ్యస్థ, పెద్ద వ్యాపార సంస్థల కోసం ప్రత్యేకంగా రూపొందించబడింది. ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్‌లో, కస్టమర్‌ల ప్రత్యేక అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా నిజంగా అసాధారణమైన బ్యాంకింగ్ అనుభవాన్ని అందించాలని మేం విశ్వసిస్తున్నాం" అని తెలిపారు.

సమస్యలు పరిష్కరిస్తా : కార్పొరేటర్ కళ్లెం



నవతెలంగాణ - హయత్ నగర్

హయత్‌నగర్ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హామీ ఇచ్చారు. హయత్ నగర్ డివిజన్‌లోని రంగనాయకుల గుట్టలో ఉన్నటువంటి వరదనీటి కాల్వలో చెత్తా చెదారం చేరి దుర్వాసనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన కార్పొరేటర్ మంగళవారం సమస్యను పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి ఆ వరద నీటి కాల్వను శుభ్రం చేయించారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ చంద్ర శేఖర్, కాలనీ వాసులు మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి



నవతెలంగాణ - చైతన్యపురి

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని భాష్యం పాఠశాల జోనల్ ఎగ్జిక్యూటివ్ అధికారి అంకమ్మరావు అన్నారు. కొత్తపేటలో భాష్యం లిటిల్ చాంప్స్ నిర్వహించిన జోనల్ క్రీడా పోటీల్లో ఆర్కేపురం బ్రాంచ్ భాష్యం విద్యార్థులు పరుగు పందెం, త్రో బాల్ పోటీల్లో ప్రథమ బహుమతులు సాధించారు. ఈ మేరకు మంగళవారం అంకమ్మరావు మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు ఎంతో ముఖ్యమని, క్రీడలతోనే శారీరకంగా, మానసికంగా బలంగా తయారవుతారని తెలిపారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ప్రిన్సిపాల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

సీ అండ్ డీపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



- పిన్ పాయింట్ ప్రోగ్రాం చేయాలి
- వంద శాతం జీవీపీ పాయింట్లను తొలగించాలి
- ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తే జరిమానా విధించండి
- జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్

నవతెలంగాణ - సిటీబ్యూరో

నగరంలో సీ అండ్ డీ వేస్టేజ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ ఏ.ఎం.హెచ్.ఓలను ఆదేశించారు. మంగళవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జోనల్ కమిషనర్లు, హెల్త్ అండ్ శానిటేషన్ విభాగం అధికారులతో పారిశుధ్య నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ సిస్టం, స్ట్రీట్ స్వీపింగ్ మిషన్స్ పర్యవేక్షణ, జీవీపీల తొలగింపు, సీ అండ్ డీ వేస్టేజ్, తదితర అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎస్ డబ్ల్యూ జీ కార్మికుల హాజరును పర్యవేక్షించాలని, శానిటేషన్ వర్కర్ల హాజరుకు సంబంధించి మొబైల్ ఆధారిత ఫేషియల్ రికగ్నిషన్ (ముఖగుర్తింపు) బయోమెట్రిక్ అటెండెన్స్ సిస్టం అమలుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పిన్ పాయింట్ ప్రోగ్రాం చేయాలని, స్వీపింగ్ యంత్రాలపై పర్యవేక్షణ ఉండాలన్నారు. ఊడ్చిన చెత్తను వేసేందుకు నల్లటి కవర్లు ఉపయోగించాలని, నిర్ణీత చెత్త సేకరణ పాయింట్లను గుర్తించాలని సూచించారు. చెత్త సేకరణ పాయింట్ రూట్ ప్లాన్ వేయడంతో పాటు రాంకీ వాహనాలతో టై అప్ చేయాలన్నారు. రోడ్లపై చెత్త వెయ్యకుండా బోర్డులను ప్రదర్శించాలని తెలిపారు. వీధి వ్యాపారులు, దుకాణదారులు చెత్త డబ్బాలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేస్తే జరిమానా విధించాలన్నారు. మార్కెట్ వ్యర్థాల సేకరణకు వీధి వ్యాపారులు, వాణిజ్య దుకాణాల యజమానులకు స్వచ్ఛ ఆటో ట్రాలీలతో టై అప్ చేయాలని సూచించారు. సీ అండ్ డీ వ్యర్థాలను అక్రమంగా డంపింగ్ చేయడంపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రక్ ఆపరేటర్లతో సమావేశాలు నిర్వహించాలని, టోల్ ఫ్రీ నెంబర్, మొబైల్ అప్లికేషన్లకు సంబంధించి పౌరులకు, ట్రక్ ఆపరేటర్లకు అవగాహన కల్పించాలన్నారు. నగరంలోని పలు ఏరియాలలో నిర్మాణాలు చేపడుతున్న వారు నిర్మాణ మెటీరియల్ ను రోడ్డుపైనే వేస్తున్నారని, అలాంటి వారికి జరిమానా విధించాలని, తిరిగి అదే విధంగా చేస్తే మెటీరియల్‌ను సీజ్ చేయడంతో పాటు ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయాలన్నారు. గార్బేజ్ వల్నరబుల్ పాయింట్లను పూర్తిగా తొలగించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జీవీపీలను సక్రమంగా ఎత్తివేతకు సరైన ప్రణాళిక చేయాలని, జోనల్ స్థాయిలో అదనపు వాహనాలను అందించాలన్నారు. వాహనాలను ట్రాక్ చేయాలని తెలిపారు. అన్ని మురికి వాడల్లో ఎస్ఎల్ఎఫ్‌లతో అవగాహన కల్పించాలని, బల్క్ వేస్ట్ జనరేటర్లను పునరుద్ధరించాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్లు స్నేహ శబరీష్, చంద్రకాంత రెడ్డి, సునంద, చీఫ్ మెడికల్ అధికారి డాక్టర్ పద్మజ, జోనల్ కమిషనర్‌లు రవి కిరణ్, హేమంత్ బోర్కడే, అభిలాష్ అభినవ్, వెంకన్న, పీడీ సౌజన్య, స్వేచ్ఛ భారత్ పీడీ భారత్ కుమార్, ఏఎంహెచ్ఓలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యం వర్ధంతి



నవతెలంగాణ-తుర్కయంజాల్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు, ఉక్కు మహిళ కామ్రేడ్ మల్లు స్వరాజ్యం వర్ధంతిని పురస్కరించుకొని సీపీఐ(ఎం) తుర్కయంజాల్ మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో రాగన్నగూడలోని పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి మంగళవారం పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు డి కిషన్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం సాగిన నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కీలక భూమిక పోషించిన గొప్ప విప్లవ యోధురాలు మల్లు స్వరాజ్యం అని కొనియాడారు. దున్నే వాడికి భూమి కావాలని, వెట్టిచాకిరీ అంతం కావాలని, నైజాం నిరాంకుశ పాలన నుండి ప్రజల్ని విముక్తి చేయాలని తన 13వ ఏటనే ప్రజలను తన పాటలతో, మాటలతో ఐక్యం చేసి చైతన్యం చేసిందని గుర్తు చేశారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై నిస్వార్థంగా, ప్రజాస్వామ్య యుతంగా పని చేస్తూ.. నిజమైన ప్రజా ప్రతినిధులంటే ఎలా ఉండాలో ప్రజలకు సేవ చేసి చూపించారన్నారు. కానీ నేటి ప్రభుత్వాలు పెట్టుబడుదారులకు, భూస్వాములకు కొమ్ముకాస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని, కార్పొరేట్ పెద్దలకు లాభలు చేకూరుస్తూ ప్రజలపై భారలు మోపుతున్నాయని మండిపడ్డారు. అలాంటి విధానాలను తిప్పికొట్టడం కోసం ప్రజల్ని చైతన్యం చేసి పోరాటం వైపు నడిపించడమే మల్లు స్వరాజ్యంకు అర్పించే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి యంజె ప్రకాష్ కారత్, సీపీఐ(ఎం) తుర్కయంజాల్ మున్సిపల్ నాయకులు ఎం.సత్యనారాయణ, ఐ.భాస్కర్, బి.శంకరయ్య, జె ఆశీర్వాదం, ఎన్. యాదగిరి, యం.విజయ్ కుమార్, యం. యాదయ్య, కె.వెంకటకృష్ణ, పల్లె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'సహకార సంఘాలు
రైతుల సంక్షేమం కోసం పనిచేస్తాయి'



నవతెలంగాణ-తుర్కయంజాల్

సహకార సంఘాలు రైతుల సంక్షేమం కోసం పని చేస్తాయని డీసీసీబీ చైర్మెన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. మంగళవారం తుర్కయంజాల్‌లోని రొక్కం సత్తిరెడ్డి గార్డెన్‌లో సహకార సంఘం 50వ సర్వసభ్య సమావేశం సత్తయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంక్ సెక్రటరీ వై.రాందాస్ గడిచిన ఆరు నెలల కాలంలో జరిగిన ఆర్థిక లావాదేవీల జమ, ఖర్చులను చదివి వినిపించారు. అనంతరం సత్తయ్య మాట్లాడుతూ గడిచిన ఆర్థిక సంవత్సరంలో సంఘం దాదాపు రూ. 3 కోట్ల 22 లక్షల పై చిలుకు నికర లాభం గడించిందన్నారు. సకాలంలో అప్పులు చెల్లించిన సభ్యులకు, ఖాతాదారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. బ్యాంకు అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన సంఘ సిబ్బందిని కొనియాడారు. రైతులు ఇప్పటివరకు తీసుకున్న అన్ని రకాల రుణాలను, కిస్తులను సకాలంలో చెల్లించాలని కోరారు. సంఘం నుంచి వ్యవసాయ అప్పు తీసుకొని అట్టి అప్పు నిలువ ఉండి అప్పుదారు చనిపోతే సంఘం నుండి వారి కుటుంబ సభ్యులకు రూ.25 వేలు ఆర్థిక సహాయం చేస్తున్నామన్నారు. సభ్యులకు వ్యవసాయ పనిముట్లు, యంత్ర పరికరములు మొదలగు వాటిపై సబ్సిడీని సంఘమే భరించి రైతులకు అందజేస్తుందన్నారు. రైతు రుణమాఫీ వారివారి 228 మంది ఖాతాలో దాదాపు రూ. 1 కోటి 45 లక్షలు జమ చేశామన్నారు. కోహెడలో 5 ఎకరాల స్థలంలో డీసీసీబీ ఋణ సహకారంతో 5 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల రెండు గోదాములు నిర్మించామన్నారు. 1500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల శీతల గిడ్డంగి నిర్మాణ దశలో ఉన్నదని పేర్కొన్నారు. సంఘం ద్వారా పాఠశాలలకు ఎల్ఈడీ టీవీలు అందజేశామని తెలిపారు.

వ్యవసాయ కుటుంబానికి చెంది నలుగురు యువకులు కలిసి వస్తే జేసీబీ కొనుగోలుకు ఋణాలు అందజేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో సహకార సంఘం మాజీ చైర్మెన్ రొక్కం భీంరెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, తుర్కయంజాల్ సహకార సంఘం వైస్ చైర్మెన్ కొత్త రాంరెడ్డి, సభ్యులు సామ సంజీవ రెడ్డి, జక్క రాంరెడ్డి, కొండ్రు స్వప్న శ్రీనివాస్, చాపల యాదగిరి, చెక్క లక్ష్మమ్మ, శీలం లక్ష్మమ్మ, కౌన్సిలర్ కొండ్రు మల్లేష్, సంఘం మాజీ ఉపాధ్యక్షుడు కొత్త చంద్రారెడ్డి, నాయకులు పుల్లగుర్రం విజయానంద రెడ్డి, సంపాతీశ్వర్ రెడ్డి, సుధాకర్, నిరంజనరెడ్డి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

రోడ్డు డెవలప్‌మెంట్
కార్పొరేషన్ చైర్మెన్‌కు సన్మానం



నవతెలంగాణ-హయత్ నగర్

తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మల్ రెడ్డి రామ్ రెడ్డిని మంగళవారం ఆయన కార్యాలయంలో బంజారా కాలనీ వాసులు మర్యాద పూర్వకంగా కలిశారు. తర్వాత శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు బాలు నాయక్, దాసు నాయక్, సూర్యా నాయక్, వచ్యా నాయక్, సతీష్, రాజు, జైపాల్, బాలాజీ నాయక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ చైర్మెన్‌కు సన్మానం



నవతెలంగాణ-హయత్ నగర్

తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన నగరి ప్రీతంను మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వర్కింగ్ చైర్మన్ గంట శ్రావణ్ కుమార్, తెలంగాణ బీసీ విద్యార్థి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవరకొండ నరేష్, గ్యార వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు నరేష్, చిప్పల పల్లి పవన్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.

నర్సింహా రెడ్డిని కలసిన నాయకులు



నవతెలంగాణ-బడంగ్‌పేట్

తెలంగాణ రాష్ట్ర నూతన అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డిని మంగళవారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కలిశారు. ఈ సందర్భంగా చల్లా నర్సింహా రెడ్డిని పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గట్టు బాలకృష్ణ, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిందితుడికి మూడేండ్ల జైలు శిక్ష

రూ. 6వేల జరిమానా

నవతెలంగాణ-హయత్ నగర్

బాలికపై లైంగికదాడికి పాల్పడిన 72 ఏండ్ల నిందితుడికి మూడేండ్ల జైలు శిక్షతో పాటు రూ.6 వేల జరిమానా విధించిందని రాచకొండ పోలీస్ కమిషనర్ డా. తరుణ్ జోషి వెల్లడించారు. వివరాల్లోకి వెళితే 2019లో బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎర్రకుంట, కొత్తపేటలో నివాసం ఉండే షేక్ అబ్దుల్ రషీద్ ఓ బాలికపై లైంగికదాడి చేశాడు. పోలీసులు ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు సరైన ఆధారాలు సమర్పించగా కేసు పూర్వ పరాలు పరిశీలించిన రంగారెడ్డి జిల్లా కోర్టు.. నిందితుడికి శిక్ష ఖరారు చేసింది. బాధితురాలికి ఒక లక్ష రూపాయల నగదు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది.

మల్ రెడ్డి రాంరెడ్డికి శుభాకాంక్షలు



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

రాష్ట్ర ఆర్ అండ్ బి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మెన్‌గా ఇటీవల నియమితులైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్ రెడ్డి రాంరెడ్డిని కాంగ్రెస్ పెద్ద అంబర్‌పేట మున్సిపల్ మహిళా అధ్యక్షురాలు యంజాల పరమేశ్వరి సంజీవ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యంజాల పరమేశ్వరి సంజీవ మాట్లాడుతూ మల్‌రెడ్డి రాంరెడ్డి కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలను వెన్నుతట్టి ముందుకు నడిపిన నాయకులు అని కొనియాడారు. రాంరెడ్డి అడుగులో ఆడుగై కాంగ్రెస్ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. ప్రజా సంక్షేమ అభివృద్ధి కోసం రాంరెడ్డి భవిష్యత్ లో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు.

'అభివృద్ధి సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి'



నవతెలంగాణ - బడంగ్ పేట్

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలే పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని బీజేపీ చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి అన్నారు. మంగళవారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న సి.కే.ఆర్.కే. టి.ఆర్.పంక్షన్ హాల్లో బూత్ అధ్యక్షులు, ఆపై స్థాయి కార్యకర్తల సమావేశానికి మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణరెడ్డి, చేవెళ్ల లోక్‌సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికలు ప్రధాని మోడీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మధ్యే ఉంటాయన్నారు. బీజేపీకి 400కు పైగా సీట్లు రావటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కరెంటు వస్తుందన్నా, వేతనాలు వస్తున్నాయన్నా, పింఛన్లు వస్తున్నాయన్న అది మోడీ చలువేనన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని దుష్ప్రచారం చేస్తున్నారని అది నిజం కాదన్నారు. వాస్తవానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్‌కు ఓటేసిన వారు 50 శాతం బీజేపీకి వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. బీఆర్ఎస్‌కు వేసిన 60 నుంచి 70 శాతం మంది బీజేపీకి వేయనున్నారని తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు తుల్ల వీరేంద్రరెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి అందెల శ్రీరాములు, వీరేంద్ర గౌడ్, జంగా యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కొండా వెంకటేష్, పెండ్యాల నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



- ఈవీడీఎం డైరెక్టర్ ప్రకాశ్ రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిస్టిక్స్ సర్వెలెన్స్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ఈవీడీఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని మంగళవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టిక్స్ సర్వెలెన్స్ బృందాలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. విధులు, బాధ్యతలు, ఫిర్యాదులపై తక్షణమే స్పందించడం, నిరంతర తనిఖీ నిర్వహణ, ఇ.ఎస్.ఎమ్.ఎస్ అప్లికేషన్, సి-విజిల్ యాప్ తదితర అంశాలపె దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనలు విధిగా పాటించాలని, అన్ని పార్టీలు, అభ్యర్థుల పట్ల నిబంధనలకు అనుగుణంగా సమదృష్టితో వ్యవహరించాలన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు గురి కావాల్సి వస్తుందన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే విధంగా నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా వాస్తవాలను నిర్ధారించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు సమకూర్చిన వాహనాలకు అత్యాధునిక సాంకేతికతతో కూడిన పీ.టీ.జీ కెమెరాలతోపాటు జీ.పీ.ఎస్ ట్రాకింగ్ ఉంటుందని తెలిపారు. వీటి ద్వారా నిఘా బృందాల పనితీరును కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు అందిన 15 నిమిషాల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అక్కడికి చేరుకోవాలన్నారు. తనిఖీల సమయంలో సాధారణ ప్రజలకు ఇబ్బందులు ఏర్పడకుండా సంయమనంతో వ్యవహరించాలని, నగదును జప్తు చేసిన సందర్భాలలో వీడియో కవరేజీ చేయాలని, తప్పనిసరిగా రశీదులు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవీడీఎం, డీ.ఎస్.పీ శ్రీనివాస్, సుదర్శన్, జిల్లా వ్యయ పరిశీలకులు నోడల్ అధికారి శరత్ చంద్ర, ఎఫ్.ఎస్.టీ, ఎస్.ఎస్.టీ బృందాలు చేయాల్సిన విధులు, బాధ్యతలు, ఈ ఎస్ఎంఎస్ అప్లికేషన్, సీ-విజిల్‌యాప్ తదితర అంశాలపై మాస్టర్ ట్రైనర్స్ అవగాహన కల్పించారు.

బీఆర్ఎస్ గెలుపు కోసం పనిచేయాలి



- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ- బడంగ్‌పేట్

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతీ ఒక్క కార్యకర్త సైనికులుగా పని చేయాలని, నాయకులు కార్యకర్తలకు అండగా ఉండాలని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని పెద్దబావి మల్లారెడ్డి పంక్షన్ హాల్లో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మున్సిపల్ కార్పొరేషన్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రాజ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయం కోసం అందరం కలసి కట్టుగా పని చేయాలని కోరారు. మాజీ సీఎం కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయటం జరిగిందన్నారు. నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 100 రోజులు గడిచినా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం తప్ప.. ఏ ఒక హామీని నెరవేర్చిన పాపాన పోలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం మాజీ సీఎం కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో ప్రజలకు కోసం అమలు చేసిన ప్రతి అభివృద్ధి సంక్షేమ పథకాలల్లో అవినీతి జరిగిందని ఆరోపించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి, ఢిల్లీలో పార్టీ సత్తా చాటాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ ఇబ్రమ్ శేఖర్, పార్టీ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, ఫ్లోర్ లీడర్ సూర్లగంటి అర్జున్, కార్పొరేటర్లు బీమిడి స్వప్న జంగారెడ్డి, సంరెడ్డి స్వప్న వెంకటరెడ్డి, పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, యాతం పవన్ కుమార్ యాదవ్, సి.హెచ్.శివ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు పెద్దబావి ఆనంద్ రెడ్డి, ముత్యాల కృష్ణ, మహేశ్వరం నియోజకవర్గం పార్టీ ఉపాధ్యక్షులు నిమ్మల నరేందర్ గౌడ్, లక్ష్మి నర్సింహారెడ్డి, కోల శ్రీనివాస్, అనుబంధ సంఘాల ఎస్సీ సెల్ అధ్యక్షులు పి.సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కందికంటి విజయ్ కుమార్



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

స్వేరో సుప్రీం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాజీ సీఎం కేసీఆర్ సమక్షంలో ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్ హౌజ్‌లో సోమవారం బీఆర్ఎస్‌లో చేరిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా స్వేరో రాష్ట్ర నాయకులు కందికంటి విజయ్ కుమార్ స్వేరో ప్రవీణ్ కుమార్ కూడా బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా కేసీఆర్ వారిని బీఆర్ఎస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ గతంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, స్వేరోస్ నెట్వర్క్ వైస్ చైర్మెన్ గా, స్వేరో సర్కిల్ ఫౌండర్ గా పని చేశానని తెలిపారు. లక్షల జీతం ఉన్నా తన ఉద్యోగానికి రాజీనామా చేసి డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో 10 సంవత్సరాలుగా ప్రధాన అనుచరునిగా కొనసాగుతూ దళిత బహుజన ఐక్యత కోసం పోరాడానని గుర్తు చేశారు. ఇక ముందు కూడా బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమ కోసం పోరాడుతానని తెలిపారు.


గెలుపే లక్ష్యంగా పని చేయాలి : తీగల కృష్ణారెడ్డి



నవతెలంగాణ - మీర్‌పేట్

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని మహేశ్వరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి కార్యకర్తలకు సూచించారు. మంగళవారం మీర్‌పేట్‌లోని తీగల కృష్ణారెడ్డి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లతో కలిసి మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు సామిడి గోపాల్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డి, రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితా హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే చేవెళ్ల పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మహేశ్వరం నియోజకవర్గంలో భారీ మెజార్టీ తీసుకురావడానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలోవ మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బేరా బాలకిషన్, ఆకుల అరవింద్ కుమార్, సరికొండ పాండు, సరికొండ మల్లేష్, మద్ది కర్ణాకర్ రెడ్డి, రావిరాల మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి, సుభాన్పూర్ రాఘవేందర్ రెడ్డి, మర్యాద రాఘవేందర్ రెడ్డి, పల్లె పండు గౌడ్, మూల హనుమంత్ రెడ్డి, బొర్రా జగన్ రెడ్డి, సదానంద్ గౌడ్, సత్యానారాయణ రెడ్డి, జలపల్లి సుధాకర్ గౌడ్, చామల శైలజ రెడ్డి, ఎస్.కె మమ్మద్, పంతంగి రాము గౌడ్, మీర్‌పేట్ కోఆప్షన్ సభ్యులు రవి నాయక్, చప్పిడి సంతోష్ రెడ్డి, కుంచ నాగేందర్ గౌడ్, ముప్పిడి లింగస్వామి గౌడ్, పగడాల ఎల్లన్న, రాకేష్ రెడ్డి, గోపిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డిలతోపాటు 200 మంది ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

'చేవెళ్ల అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం'



నవతెలంగాణ - చైతన్యపురి

కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా సీనియర్ మైనార్టీ నాయకుడు ఎస్కే మహమ్మద్ అన్నారు. కాంగ్రెస్ తెలంగాణ ఇన్‌చార్జి దీప దాస్ మున్షి సమక్షంలో పార్టీలో చేరిన ఎస్కే మహమ్మద్ మంగళవారం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, రంగారెడ్డి జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ అనిత రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మహేశ్వరం నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీ తీసుకురావడానికి కార్యకర్తలందరూ కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి వంద రోజుల్లోనే ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న సందర్భంగా వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల అరవింద్ కుమార్, ముప్పిడి లింగస్వామి గౌడ్, పగిళ్ల భూపాల్ రెడ్డి, ఎండీ అహ్మద్, రఫీక్ బాబా తదితరులు పాల్గొన్నారు.

6

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్
HMDA

బుధవారం | మార్చి 20, 2024 | www.navatelangana.com

విద్యుద్ఘాతంతో వ్యక్తికి తీవ్ర గాయాలు

- పరామర్శించిన బేగంబజార్ డీఈ నెహ్రూ
- సరైన వైద్య సదుపాయం కల్పించాలని టీఎస్యుఈఈయు (సీఐటీయు) డిమాండ్



నవతెలంగాణ - ధూల్ పేట్

బేగంబజార్ డివిజన్ కార్వాన్ ఎఫ్ఓసీ లో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్ ఉద్యోగి పి. గజానంద్ ట్రాన్స్ ఫార్మర్ పని చేస్తుండగా 11కేవి షాక్ గురయ్యాడు. దాంతో అతని రెండు చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే తోటి ఉద్యోగులు మలక్ పెట్ యశోద ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న బేగం బజార్ డీఈ నెహ్రూ నాయక్ ఆస్పత్రికి చేరుకుని పరామర్శించారు. అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు.



సరైన వైద్య సదుపాయం కల్పించాలి

బేగంబజార్ డివిజన్ కార్వాన్ లో విధి నిర్వహణలో ప్రమాదానికి గురైన గజానంద్ ను టీఎస్‌యూఈఈయూ సీఐటీయు రాష్ట్ర జనరల్ సెక్రెటరీ వి గోవర్ధన్, నాయ కులు లక్ష్మి నారాయణ , కనకయ్య, కృష్ణారెడ్డి శ్రీనివాస్, మహేందర్, సుధాకర్, ఉమాశంకర్, డివిజన్ కమిటీ సభ్యులు హాస్పిటల్ కు వచ్చి ప్రమాద వివరాలు తెలుసుకొని పరామర్శించారు. అనంతరం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ వి గోవర్ధన్ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో గాయాలైన గజానంద్‌కు సరైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. డీఈ నెహ్రూ నాయక్ తో చర్చించి, బాధితుడికి సరైన వైద్య సదుపాయం కల్పించాలని కోరారు. లేని యెడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామన్నారు.



కనీస వేతనాలు సవరించి కొత్త జీవోలను విడుదల చేయాలని కోరుతూ చర్లపల్లి పారిశ్రామిక ప్రాంతంలో కరపత్రాలు పంచుతున్న హై క్యూబు, ఎన్నార్టిక్ కార్మికులు.

డిపాజిట్లు కోల్పోతున్నరు

కొన్నేండ్లుగా పెరుగుతున్న ఇలాంటి అభ్యర్థుల సంఖ్య

1951 మొదటి లోక్‌సభ ఎన్నికల నుంచి ఇప్పటి వరకు వీరి సంఖ్య 71వేలకు పైగానే

- 2019 ఎన్నికల్లో ఇది 86 శాతం
- ఎన్నికల సంఘం సమాచారం



న్యూఢిల్లీ : ఎన్నికల్లో పోటీ చేసే పలువురు అభ్యర్థులు విజయం సాధించకపోయినా.. డిపాజిట్లు దక్కించుకోవటాన్ని ఒక సవాలుగా తీసుకుంటారు. ముఖ్యంగా, ప్రధాన పార్టీల అభ్యర్థులకైతే ఇది పరువుకు సంబంధించిన అంశం. ఒక అభ్యర్థి డిపాజిట్ కోల్పోతే ప్రత్యర్థి పార్టీలు, నాయకులకు విమర్శించే ఆయుధం దొరికినట్టుగా భావిస్తారు. అయితే, దేశంలో జరిగే పలు ఎన్నికల్లో ఇలా డిపాజిట్లు కోల్పోతున్న అభ్యర్థుల సంఖ్య క్రమక్రమంగా పెరుగుతున్నది. ఎన్నికల సంఘం సమాచారాన్ని విశ్లేషిస్తే ఈ విషయం వెల్లడైంది.

ఎన్నికల కమిషన్ డేటా ప్రకారం.. దేశంలో 1951లో జరిగిన మొదటి లోక్‌సభ ఎన్నికల నుంచి పలు పార్టీలు, స్వతంత్రులు 71,000 మందికి పైగా అభ్యర్థులు తమ నియోజకవర్గాల్లో పోలైన మొత్తం చెల్లుబాటు అయ్యే ఓట్లలో కనీసం ఆరో వంతు ఓట్లను పొందటంలో విఫలమైనందుకు తమ సెక్యూరిటీ డిపాజిట్‌ను కోల్పోయారు. 2019 ఎన్నికల్లో 86 శాతం మంది అభ్యర్థులు ఈ పరిస్థితిని ఎదుర్కొన్నారు. పోలైన మొత్తం చెల్లుబాటయ్యే ఓట్లలో కనీసం ఆరో వంతు ఓట్లను పొందటంలో విఫలమైతే.. వారి డిపాజిట్లను ట్రెజరీకి మళ్లించాలని ఎన్నికల సంఘం నిబంధనలున్నాయి.

ఏమిటీ సెక్యూరిటీ డిపాజిట్?

ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు సెక్యూరిటీ డిపాజిట్ కింద కొంత మొత్తాన్ని ఎన్నికల కమిషన్‌కు చెల్లించాల్సి ఉంటుంది. ఇది జనరల్ అభ్యర్థులకు రూ.25వేలుగా, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ. 12,500గా ఉన్నది. అభ్యర్థులు తమ నియోజకవర్గాల్లో పోలైన మొత్తం చెల్లుబాటు అయ్యే ఓట్లలో కనీసం ఆరోవంతు ఓట్లను పొందితే.. వారు తమ సెక్యూరిటీ డిపాజిట్‌ను పొందగలుగుతారు. లేకపోతే, ఆ డిపాజిట్ మొత్తాన్ని అభ్యర్థులు కోల్పోతారు.

మొదటి లోక్‌సభ ఎన్నికల నుంచి ఇప్పటి వరకు పోటీ చేసిన 91,160 మంది అభ్యర్థులలో 71,246 మంది తమ సెక్యూరిటీ డిపాజిట్‌ను కోల్పోయారు. అంటే, మొత్తం 78 శాతం మంది కనీసం డిపాజిట్‌ను కూడా దక్కించుకోలేదు. 1951లో జనరల్ అభ్యర్థులు రూ.500, ఎస్సీ, ఎస్టీ వర్గాల అభ్యర్థులు రూ.250 సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాల్సి ఉండేది. అది ప్రస్తుతం జనరల్ అభ్యర్థులకు రూ.25,000, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.12,500కి పెరిగింది. ఎన్నికల్లో అభ్యర్థులు డిపాజిట్లను కాపాడుకోవటం గర్వకారణంగా, డిపాజిట్లు జప్తు చేయటం అవమానకరమైనదిగా భావిస్తారని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు.

గత ఎన్నికల్లో బీఎస్పీ నుంచే అధికంగా

2019 ఎన్నికలలో, ప్రముఖ రాజకీయ పార్టీలలో బీఎస్పీ అత్యధిక స్థానాల్లో డిపాజిట్లను కోల్పోయింది. ఆ పార్టీ నిలిపిన 383 మంది అభ్యర్థులలో 345 మంది డిపాజిట్లను దక్కించుకోలేకపోయారు. ఇక తర్వాతి స్థానంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన 421 మంది అభ్యర్థులలో 148 మంది డిపాజిట్లు కోల్పోయారు. ఇక బీజేపీ నుంచి 51 మంది అభ్యర్థులు డిపాజిట్లు దక్కించుకోవటంలో విఫలమయ్యారు. ఈ ఎన్నికల్లో అన్ని పార్టీల నుంచి 86 శాతం మంది అభ్యర్థుల డిపాజిట్లు గల్లంతు కావటం గమనార్హం.

ఆయా లోక్‌సభ ఎన్నికల్లో ఇలా..!

1951–52లో జరిగిన తొలి లోక్‌సభ ఎన్నికల్లో దాదాపు 40 శాతం, అంటే 1,874 మంది అభ్యర్థుల్లో 745 మంది డిపాజిట్లు కోల్పోయారు. ఆ తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో అభ్యర్థులు డిపాజిట్లు కోల్పోయే ట్రెండ్ క్రమంగా పెరిగింది.


1996లో జరిగిన 11వ లోక్‌సభ ఎన్నికల సమయంలో 91 శాతం అంటే 13,952 మంది అభ్యర్థుల్లో 12,688 మంది డిపాజిట్లు కోల్పోయారు. ఈ ఎన్నికల్లో లోక్‌సభ స్థానాలకు అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు పోటీ పడ్డారు. 1991–92లో, 8,749 మంది అభ్యర్థులలో 7,539 మంది (86 శాతం మంది) తమ సెక్యూరిటీ డిపాజిట్ కోల్పోయారు. 2009లో, 8070 మందిలో 6829 మంది అభ్యర్థులు(85 శాతం మంది) అభ్యర్థులు డిపాజిట్లు పొందలేకపోయారు. ఇక 2014 లోక్‌సభ ఎన్నికల్లో పలు పార్టీలు, స్వతంత్రులు 8,251 మంది అభ్యర్థులు పోటీ చేశారు. ఇందులో 7,000 మంది (84 శాతం) తమ సెక్యూరిటీ డిపాజిట్‌ను కోల్పోయారు.

జాతీయ పార్టీల ప్రదర్శన ఒకే..
2009 లోనే దారుణం

జాతీయ పార్టీల అభ్యర్థులు తమ డిపాజిట్లను నిలుపుకోవటంలో మంచి ప్రదర్శననే కనబరుస్తున్నారు. 1951–52లో జరిగిన మొదటి లోక్‌సభ ఎన్నికల్లో జాతీయ పార్టీలకు చెందిన 1,217 మంది అభ్యర్థుల్లో 28 శాతం మంది మాత్రమే, అంటే 344 మంది డిపాజిట్లు కోల్పోయారు. 1957లో తదుపరి ఎన్నికలలో 919 మంది అభ్యర్థులలో 130 మంది(14 శాతం) అభ్యర్థులు మాత్రమే డిపాజిట్లు దక్కించుకోలేకపోయారు. 1977 ఎన్నికల్లో మాత్రం జాతీయ పార్టీలు చక్కని ప్రదర్శననే కనబర్చాయి. ఈ సంఖ్య అతి తక్కువగా 9 శాతంగానే ఉన్నది. ఈ పార్టీలకు చెందిన 1,060 మంది అభ్యర్థులలో 100 మంది మాత్రమే (తొమ్మిది శాతం) డిపాజిట్లు కోల్పోయారు. 2009 సార్వత్రిక ఎన్నికలు మాత్రం ఇందుకు విరుద్ధంగా ఉన్నాయి. జాతీయ పార్టీల అభ్యర్థులలో దాదాపు ప్రతి రెండో అభ్యర్థి డిపాజిట్లు కోల్పోయారు. ఈ ఎన్నికల్లో జాతీయ పార్టీలకు చెందిన 1,623 మంది అభ్యర్థుల్లో 779 మంది డిపాజిట్లు దక్కించుకోలేదు.

ప్రజలకు రాజకీయాలపై ఆసక్తి

ఢిల్లీ యూనివర్శిటీలోని జీసస్ అండ్ మేరీ కాలేజ్‌లోని పొలిటికల్ సైన్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ సుశీల రామస్వామి మాట్లాడుతూ... భారత్‌లో రాజకీయ కార్యకలాపాలు చాలా ప్రాథమికమైనవిగా భావించబడుతున్నందున చాలా మంది అభ్యర్థులు సెక్యూరిటీ డిపాజిట్ కోల్పోయినప్పటికీ ఎన్నికలలో పోటీ చేస్తారనీ, ప్రజలు రాజకీయాలపై చాలా ఆసక్తిని కలిగి ఉంటారని అన్నారు. మరికొందరు, వారు తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి ఇష్టపడతారని తెలిపారు.భారత్‌లో 18వ లోక్‌సభకు ఎన్నికల షెడ్యూల్ ఇప్పటికే విడుదలైన విషయం తెలిసిందే. ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికల ప్రక్రియ ఏప్రిల్ 19 నుంచి ఏడు దశల్లో(ఏప్రిల్ 26, మే 7, మే 13, మే 20, మే 25, జూన్ 1 తేదీలలో) జరగనున్నాయి. జూన్ 4 న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఈ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే, కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ, ఆప్ వంటి పలు పార్టీల కూటమి 'ఇండియా' మధ్య ప్రధాన పోటీ ఉండనున్నదని ఎన్నికల విశ్లేషకులు చెప్తున్నారు.



ఆ నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి

- పోలీసులకు ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మెన్ ఆదేశాలు : నిందితులను కఠినంగా శిక్షించాలి. ప్రజాసంఘాలు

నవతెలంగాణ బ్యూరో–హైదరాబాద్

గిరిజన ట్రాన్స్ యువతి మెడలో చెప్పుల దండేని, గుండు గీసిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని రాచ కొండ పోలీసులను రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య మంగళవారం ఆదేశించారు. హయత్ నగర్‌కు చెందిన రమావత్ సౌమ్యను ఫోన్ చేసి, చౌటుప్పల్‌కు పిలిపించుకుని కారులో నల్గొండకు కిడ్నాప్ చెసి నిందితులు తీవ్రంగా కొట్టారని తెలంగాణ ట్రాన్స్ జెండర్ పీపుల్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు కేఎంపీ మోనాలిసా, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, ట్రాన్స్ జెండర్ నేత కోకిల, బాధిత యువతి సౌమ్య తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ కార్యాలయంలో కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్యను వారు కలిశారు. తమ గ్రూప్‌లోనే ఉండాలని నందిని ముఠా కిడ్నాప్ చెసి, నల్లగొండలో బంధించి మెడలో చెప్పుల దండేసి గుండు గీయించి అవమానపరిచారని వివరించారు. ఈ సంఘటనపై చౌటుప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. అయినా కేవలం ఐపీసీ సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసి పది రోజులైనా నిందితులను అరెస్టు చెయలేదని చైర్మెన్‌కు వివరించారు. దీంతో నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని . కమిషన్ చైర్మెన్ అదేశించారు.

రాఫాలో ముమ్మరంగా కొనసాగుతున్న దాడులు

పాలస్తీనా ఖండన

- కొనసాగుతున్న దోహ చర్చలు
- ఉత్తర గాజాలో పొంచివున్న కరువు



గాజా : రాఫా నగరంలో ఇజ్రాయిల్ బలగాలు జరుపుతున్న విధ్వంసక చర్యలను, కార్యకలాపాలను పాలస్తీనా విదేశాంగ మంత్రిత్వ శాఖ తీవ్రంగా ఖండించింది. అక్కడ బాంబు దాడులు ఉధృతమయ్యాయని, ఒక పద్ధతి ప్రకారం విధ్వంసక చర్యలను చేపడుతున్నారని పేర్కొంది. అంతర్జాతీయంగా విమర్శలు, ప్రతిస్పందనలు ఎదురవకుండా వుండేందుకు మూడోకంటికి తెలియకుండా రాఫా నగర విధ్వంసాన్ని ఇజ్రాయిల్ ప్రారంభించిందని పాలస్తీనా విమర్శించింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. రాఫా నగరంలో ధ్వంసమైన ప్రాంతాలు, నివాస భవనాలను చూస్తే ఈ విషయం స్పష్టమవుతోందని పేర్కొంది. కాగా దాదాపు 10లక్షల మంది పాలస్తీనియన్లు తల దాచుకున్న రాఫా నగరంపై సైన్యంతో దాడి చేయడం ఘోర తప్పిదం కాగలదని అమెరికా అధ్యక్షుడు బైడెన్ హెచ్చరించారు. ఈ నగరంపై దాడి విషయంలో పునరాలోచన చేయాలని ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహును కోరారు. కాగా రాఫాపై పదాతిదళం దాడికి ప్రత్యామ్నాయ పద్ధతులను పరిశీలించేందుకు ఇజ్రాయిల్ ప్రతినిధి బృందాన్ని వాషింగ్టన్ పంపేందుకు ప్రధాని నెతన్యాహు అంగీకరించారు. ఇప్పటివరకు గాజా యుద్ధంలో 31,819మంది మరణించగా, 73,934మంది గాయపడ్డారని పాలస్తీనా ఆరోగ్య శాఖ గణాంకాలు పేర్కొన్నాయి.

గాజా ప్రాంతంలోని 70శాతానికి పైగా ప్రజలు ముఖ్యంగా ఉత్తర గాజా ప్రాంతం కరువు బారిన పడే ప్రమాదం పొంచి వుందని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటానియో గుటెరస్ హెచ్చరించారు. ఈ విపత్తు పూర్తిగా మానవ కల్పితమేనని, సకాలంలో సరైన చర్యలు తీసుకుంటే నివారించదగ్గదేనని అన్నారు. తాజాగా విడుదలైన గణాంకాలు చూస్తే పరిస్థితి చాలా దారుణంగా వుందని, పశు గ్రాసాన్ని తినడానికి కూడా ప్రజలు వెనుకాడని దయనీయ పరిస్థితులు నెలకొన్నాయని ఐక్యరాజ్య సమితి నివేదిక పేర్కొంది. పోషకాహార సమస్య చాలా తీవ్రంగా నెలకొందని తెలిపింది.

కాగా కాల్పుల విరమణ చర్చలు ఇంకా కొనసాగుతున్నాయని కతార్ పేర్కొంది. చర్చల్లో పురోగతి వుంటుందా లేదా అనేది ఇప్పుడే మాట్లాడడం తొందరపాటు అవుతుందని కతార్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి వ్యాఖ్యానించారు. అయితే రాఫా నగరంపై ఏ దాడి జరిగినా అది మానవ విపత్తుకు దారి తీయగలదని, అప్పుడు చర్చలపై ప్రతికూల ప్రభావం పడుతుందని హెచ్చరించారు. తాత్కాలికంగా కాల్పుల విరమణ, మానవతా సాయంపైనే ప్రదానంగా దృష్టి సారించి దోహాలో చర్చలు సాగుతున్నాయని తెలిపారు.

మిలియన్ దాటిన యాప్ ఇన్‌స్టలేషన్లు

నవతెలంగాణ – హైదరాబాద్

ఆవిష్కరించిన నెలరోజుల్లోనే 10లక్షలకు పైగా ఇన్స్టాలేషన్లు జరిగాయని భారతదేశపు స్వదేశి యాప్ మార్కెట్ ప్లేస్ అయిన ఫోన్ పేకు చెందిన ఇన్డస్ యాప్ స్టోర్ మంగళవారం ప్రకటించింది. కోఫౌండర్ సీపీవో ఆకాష్ దోంగ్రే మాట్లాడుతూ వినియోగదారులు ఒక మెరుగైన ఉత్పత్తి ఎక్స్పిరియన్సు అందించడంలో ఇలాగే ముందు నిలిచేలా కొత్త హంగులను నిరంతరం కొనసాగి స్తూ మా యాప్ స్టోర్ ఎక్స్పిరియన్సు మెరుగుప రుస్తూ ఉంటామన్నారు. ప్రతి 10 రోజులకు కొత్త కొత్త అప్డేట్లు వచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తు న్నామన్నారు.

కొత్త పెట్టుబడి అవకాశాలను పరిచయం చేసిన టాటా ఏఐఏ

నవతెలంగాణ – హైదరాబాద్

గత కొన్ని సంవత్సరాలుగా, భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో ఒకటిగా వెలుగొందుతున్న టాటా ఏఐఏ, సంపదను సృష్టించాలని కోరుకునే పెట్టుబడిదారులకు స్థిరంగా కొత్త పెట్టుబడి అవకాశాలను పరిచయం చేసింది. విభిన్న థీమ్‌లను అన్వేషించే వారి కోసం టాటా ఏఐఏ 8 యూనిట్ లింక్డ్ ఉత్పత్తుల యొక్క బలమైన సూట్‌ను అభివృద్ధి చేసింది. ఈ ఉత్పత్తులు బహుళ కాల వ్యవధిలో అత్యుత్తమ రాబడిని అందించాయి, స్థిరంగా బెంచ్‌మార్క్‌ను అధిగమించాయి. ఫండ్ పనితీరుకు జోడించడం అనేది వినియోగదారులు కొనుగోలు చేయగల యూనిట్ లింక్డ్ సొల్యూషన్‌ల సూట్. వీటిలో ఫార్చ్యూన్ ప్రో, వెల్త్ ప్రో, ఫార్చ్యూన్ మాక్సిమా మొదలైన ఉత్పత్తులు ఉన్నాయి. ఇటీవలి సంవత్సరాలలో, టాటా ఏఐఏ పరమ్ రక్షక్ (పీఆర్ సిరీస్ కింద పెట్టుబడి లింక్డ్ ప్లాన్‌లు ప్రవేశపెట్టింది. ఈ పరిష్కారాలు వినియోగదారులకు అధిక రక్షణ కవర్‌తో మార్కెట్ లింక్డ్ ప్లాన్‌లను పొందేలా చేస్తాయి, తద్వారా సంపద సృష్టి అవకాశాలతో ఆర్థిక భద్రత యొక్క ద్వంద్వ ప్రయోజనాన్ని అందిస్తాయి.

ఫోన్‌ట్యాపింగ్‌లో మరో ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు

- డీఎస్పీ డైరీలో వందలాది ఫోన్ నెంబర్లు
- ఒక మీడియా యజమాని కూడా కుమ్మక్కు
- బీఆర్ఎస్‌కు చెందిన సీనియర్ నాయకుడు సూత్రధారి
- అడవిలో పారేసిన హార్డ్‌డిస్క్‌ల కోసం సాగుతున్న పోలీసుల వేట
- కొనసాగిన ప్రణీత్‌రావు మూడో రోజు విచారణ

నవతెలంగాణ–ప్రత్యేక ప్రతినిధి

స్పెషల్ ఇంటిలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ)లో కొనసాగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో మరో ఇద్దరు ఇన్‌స్పెక్టర్లను దర్యాప్తు అధికారులు విచారిస్తున్నట్టు తెలిసింది. వరంగల్‌కు చెందిన ఈ ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు ప్రధాన నిందితుడు డీఎస్పీ ప్రణీత్‌రావు బ్యాచ్‌కు చెందిన అధికారులే అని తెలుస్తున్నది. అదే సమయంలో,ప్రణీత్‌రావు డైరీలో వందలాది ఫోన్ నెంబర్లు ఉన్నట్టు అధికారులు గుర్తించారు. ఇంకోవైపు, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ఒక మీడియా యజమాని పాత్ర కూడా ఉన్నట్టు విచారణలో వెలుగు చూసింది. ఎస్ఐబీ కార్యాలయంలో డీఎస్పీగా ఉన్న సమయంలో ప్రణీత్‌రావు అధికారంలో ఉన్న కొందరు పెద్దల ప్రోద్బలంతో ప్రతిపక్షాలకు చెందిన పలువురు నాయకుల ఫోన్ల ట్యాపింగ్‌కు పాల్పడ్డట్టు వెలుగు చూడటం, ఈ ఉదంతంలో డీఎస్పీని ప్రభుత్వం సస్పెండ్ చేయటం తెలిసిందే. అతనిపై కేసు నమోదు చేసి, కోర్టు ఆదేశాల మేరకు ఏడ్రోజుల పాటు దర్యాప్తు అధికారులు కస్టడీలోకి తీసుకొని విచారిస్తున్నారు. జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం.. ప్రణీత్‌రావును విచారిస్తున్నది.

ఆధారాలను ధ్వంస చేసి.. అడవుల్లో పడేసి..

విచారణలో ప్రణీత్‌రావుకు సంబంధించి అనేక నిజాలు వెలుగు చూస్తున్నాయి. ముఖ్యంగా, ఎస్ఐబీలోని లాగిన్ రూమ్, స్పెషల్ ఆపరేషన్ టీమ్ (ఎస్ఓటీ) గదిలో ఫోన్ ట్యాపింగ్ పరికరాలను, కంప్యూటర్ హార్డ్ డిస్కులను ధ్వంసం చేసిన ప్రణీత్‌రావు.. వాటిని తీసుకెళ్లి వికారాబాద్ అడవుల్లో పడేయటంతో ఆ పరికరాల కోసం ఒక ప్రత్యేక పోలీసు బృందం గాలింపులు జరుపుతున్నది. ఆ హార్డ్ డిస్కులలోనే తాను ట్యాపింగ్ చేసిన ప్రతిపక్ష నాయకులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఇతర వ్యాపారుల డేటా ఉన్నదనీ, వాటిని విధ్వంసం చేయటం ద్వారా ఆధారాలు దొరకకుండా చేయాలనేది ప్రణీత్‌రావు కుట్రగా దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు.

వరంగల్, సిరిసిల్ల,
ఒక మీడియా సంస్థ యజమాని ఆఫీసులో సర్వర్లు

ఈ మూడ్రోజుల విచారణలో తాను ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డట్టు అంగీకరించిన ప్రణీత్‌రావు.. వాటి వివరాలను ఎస్ఐబీకి చెందిన ఒక మాజీ ఐజీకి అందజేసినట్టుగా కూడా బయటపెట్టినట్టు తెలిసింది. అదే సమయంలో, ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం వెనక ప్రధాన సూత్రధారిగా బీఆర్ఎస్‌కు చెందిన ఒక సీనియర్ నాయకుడు కీలక పాత్ర వహించినట్టుగా కూడా ప్రణీత్‌రావు బయటపెట్టినట్టు సమాచారం. అదే సమయంలో, సిరిసిల్ల, వరంగల్‌తో పాటు హైదరాబాద్‌లోని ఒక మీడియా సంస్థ యజమాని కార్యాలయంలో సర్వర్లను పెట్టి వాటి ద్వారా ఫోన్ ట్యాపింగ్‌లకు ప్రణీత్‌రావు పాల్పడినట్టు కూడా వెలుగు చూసింది.



(ఫైల్)



మూడు షిఫ్టుల్లో 15 మందికి పైగా సిబ్బంది

ఎస్ఐబీలోని లాగిన్‌రూమ్‌లో 17కు పైగా కంప్యూటర్ల సాయంతో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని ప్రణీత్‌రావు ముందుకు సాగించినట్టు అధికారులు కనుగొన్నారు. ఈ పనులు చూడటానికి మూడు షిఫ్టుల్లో 15 మందికి పైగా ఎస్ఐబీ సిబ్బందిని ప్రణీత్‌రావు వాడుకున్నారనీ, ఈ పనిని సక్రమంగా చేస్తే ప్రమోషన్లను ఇప్పిస్తానని ఆశ పెట్టినట్టు కూడా వెలుగు చూసింది. ఈ వ్యవహారంలో ఇన్‌స్పెక్టర్లు మొదలుకొని కానిస్టేబుల్ స్థాయి అధికారుల వరకు ప్రణీత్‌రావు వాడుకున్నట్టు దర్యాప్తులో తేలింది. కాగా, ప్రణీత్‌రావు దగ్గర దొరికిన ఒక డైరీలో వందల సంఖ్యలో ఫోన్ నెంబర్లు ఉన్నాయనీ, వాటన్నిటినీ ట్యాపింగ్ చేసినట్టు అధికారులు అనుమానిస్తున్నారు. అందులో అప్పటి అధికారపక్షం కోరుకున్న ప్రతిపక్ష నాయకుల ఫోన్ ట్యాపింగ్‌లతో పాటు పలువురు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, మరికొందరు ఇతర వ్యాపారులు, సెలబ్రిటీలవి ఫోన్‌లు ట్యాపింగ్ జరిగినట్టు తెలుస్తున్నది.

మరికొందరు అధికారులు,
సిబ్బంది విచారణకు రంగం సిద్ధం

ఇంకోవైపు, మీడియా యజమాని కోరిన మేరకు మరికొందరి ఫోన్ ట్యాపింగ్‌లకు కూడా ప్రణీత్‌రావు పాల్పడినట్టు బయట పడింది. మొత్తమ్మీద, ప్రణీత్‌రావు కొన్నేండ్ల కిందనే ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాలకు తెరలేపినట్టు తెలుస్తున్నది. ఇందులో కొందరు జర్నలిస్టులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల ఫోన్‌నెంబర్లు కూడా ట్యాపింగ్‌కు గురైనట్టు వెలుగు చూసింది. దీంతో, ఇటు రాజకీయ పక్షాలు మొదలుకొని అటు ప్రభుత్వ ఉన్నతాధికారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల గుండెల్లో ఈ వ్యవహారం రైళ్లు పరిగెత్తిస్తున్నది. కాగా, దీనికి సంబంధించి ప్రణీత్‌రావుకు సహకరించారనే అనుమానాలున్న మరో ఇద్దరు ఇన్‌స్పెక్టర్లను అదుపులోకి తీసుకొని ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు విచారిస్తున్నట్టు తెలిసింది. అలాగే, ప్రణీత్‌రావుతో అంటకాగిన మరికొందరు అధికారులు, సిబ్బందికి కూడా నోటీసులు ఇచ్చి విచారించటానికి రంగం సిద్ధం చేశారు.


అడ్వెంచర్ టూరిజంపై కేరళ దృష్టి

- గతేడాది పర్యాటకుల్లో 16 శాతం వృద్ధి
- టూరిస్ట్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ సలీం వెల్లడి

నవతెలంగాణ– హైదరాబాద్

కేరళ ప్రభుత్వం అడ్వెంచర్ టూరిజంపై కీలక దృష్టి సారించింది. ఇప్పటికే ప్రకృతి అందాలతో దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్న ఆ రాష్ట్రం.. ఇక అడ్వెంచర్, హెలీ టూరిజం అభివృద్ధికి భారీగా ఖర్చు పెడుతోంది. మంగళవారం హైదరాబాద్‌లో బి2బి క్యాంపెయిన్‌ను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా కేరళ టూరిస్ట్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ విఎం సలీం మీడియాతో మాట్లాడారు. 2023లో దేశీయంగా 16 శాతం వృద్ధితో 2.2 కోట్ల మంది పర్యాటకులను ఆకర్షించామన్నారు. గతేడాది 88 శాతం పెరుగుదలతో 6.5 లక్షల విదేశీ పర్యాటకులు తమ రాష్ట్రానికి వచ్చారన్నారు. కొత్తగా 'కమ్ టు గెదర్ ఇన్ కేరళ' క్యాంపెయిన్‌తో పర్యాటకులను మరింత ఆకర్షించే పనిలో ఉన్నామన్నారు. ఇందులో భాగంగా హెలీ టూరిజంను ప్రవేశపెట్టబోతున్నామన్నారు. దీంతో 2024లో కేరళ టూరిజాన్ని సరికొత్త పుంతలు తొక్కిస్తూ రాష్ట్రంలోని అన్ని గమస్థానాలను కలపాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. దీనికి 'స్కై ఎస్కేప్స్'గా నామకరణం చేశామన్నారు. దేశంలో సమగ్ర హెలీ టూరిజం పాలసీని తీసుకొచ్చిన తొలి రాష్ట్రంగా కేరళ నిలిచిందన్నారు.





" గ్లోబల్ అడ్వెంచర్ టూరిజం మ్యాప్‌లో కేరళను ప్రథమస్థానంలో ఉంచే లక్ష్యంతో, ఈ ఏడాది నాలుగు అంతర్జాతీయ అడ్వెంచర్ స్పోర్ట్స్ ఈవెంట్‌లను నిర్వహించాలని కేరళ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రపంచవ్యాప్తంగా 2032 నాటికి అడ్వెంచర్ టూరిజం 20 శాతం వృద్ధి చెందుతుందని అంచనా. దేశీయ టూరిజం వృద్ధిలో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుందని అంచనా వేస్తున్నాము. అదే విధంగా ఏప్రిల్ 26 నుండి వయనాడ్‌లోని మనంతవడిలోని ప్రియదర్శిని టీ ప్లాంటేషన్‌లో జరుగుతుంది. మలబార్ రివర్ ఫెస్టివల్ 2024 జూలై 25 నుండి 28 వరకు కోజీకోడ్‌లోని కోడెన్‌చేరిలో నిర్వహించనున్నాం." కేరళ టూరిజం శాఖ తెలిపింది. అక్టోబర్ నుండి మార్చి వరకు కేరళను సందర్శించేందుకు ఉత్తమ సమయమన్నారు. మారుతున్న పర్యాటకుల అభిరుచులకు అనుగుణంగా, వారి బసను మరింత థ్రిల్లింగ్ మార్చడానికి విస్తృతమైన వ్యూహాలను రూపొందిస్తున్నామని సలీమ్ తెలిపారు. కొత్త ప్రాజెక్టులతో పాటు, బీచ్‌లు, హిల్ స్టేషన్‌లు, హౌస్‌బోట్లు మరియు బ్యాక్‌వాటర్ సెగ్మెంట్ వంటి రాష్ట్ర ప్రధాన ఆకర్షణలు సందర్శకుల అనుభవాన్ని మరింతగా పెంచుతాయన్నారు.

బిజినెస్

అపోలో హాస్పిటల్స్ కొత్త సీఈఓగా మధు శశిధర్



హైదరాబాద్ : ప్రముఖ ప్రయివేటు రంగ వైద్య సేవల సంస్థ అపోలో హాస్పిటల్ డివిజన్ ప్రెసిడెంట్ అండ్ సీఈఓగా మధు శశిధర్ నియమితులయ్యారు. ఆ సంస్థలోని హాస్పిటల్ వ్యాపారాలను నిర్వహించనున్నారు. పాండిచ్చేరిలోని జిప్‌మెర్‌లో వైద్య విద్యను పూర్తి చేసిన శశిధర్‌కు న్యూయార్క్‌లోని సెయింట్ లూక్స రూస్‌వెల్ట్ హాస్పిటల్‌లో పని చేసిన అనుభవం ఉంది. 2023 అక్టోబర్ నుంచి అపోలోలో చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్‌గా ఉన్నారు. శశిధర్ అంతర్జాతీయ అనుభవం తమ సంస్థకు కలిసి రానుందని అపోలో హాస్పిటల్స్ గ్రూప్ చైర్మెన్ ప్రతాప్ సి రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. అపోలో సంస్థలో 27 ఏళ్ల పాటు సేవలందించిన డాక్టర్ కె హరిప్రసాద్ ప్రస్తుత ప్రెసిడెంట్ తన పదవి నుంచి విరమణ పొందనున్నారు. కాగా అపోలో ఎండి సునీతా రెడ్డికి శశిధర్ రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది.

మహీంద్రా ట్రాక్టర్స్ నుంచి కొత్త ఓజా3140

హైదరాబాద్ : మహీంద్రా గ్రూపులో భాగమైన మహీంద్రా ట్రాక్టర్స్ కొత్తగా ఓజా 3140 మోడల్‌ను విడుదల చేసినట్లు ప్రకటించింది. ఇది ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని వరి పంటలకు సంబంధించిన తడి పనుల్లోనూ అసాధారణమైన ఫలితాలు చూపించనుందని ఆ సంస్థ తెలిపింది. 30–40 హెచ్‌పి సామర్థ్యంతో అసమానమైన పనితీరు, ఇంధన ఆదాను కలిగిన ఈ ట్రాక్టర్ తేలికగా ఉండటంతో పాటు అధునాతన పనితీరు కనపరుస్తుందని పేర్కొంది.

క్రోమాలో రూ.25వేలకే ఏసీలు

హైదరాబాద్ : ప్రస్తుత వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఏసీ, రిఫ్రిజిరేటర్లు, రూమ్ కూలర్లపై పలు ఆఫర్లను అందిస్తున్నట్లు టాటా గ్రూపులో భాగమైన క్రోమా తెలిపింది. వేసవి క్యాంపెయిన్ 2024తో మ్యాజిక్ పేరుతో పలు ఉత్పత్తులపై రాయితీలు కల్పిస్తున్నట్లు పేర్కొంది. ఇన్వెర్టర్ స్పిట్ ఏసీల ధరలు రూ.24,990 నుంచి ప్రారంభమవుతాయని తెలిపింది. ఏదైనా కొత్త ఏసీ కొనుగోలుపై గరిష్ఠంగా రూ6,500 వరకు ఎక్స్ఛేంజీ ప్రయోజనాలు పొందవచ్చని పేర్కొంది.